# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com    ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433    E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్    బుధవారం 25-10-2023    NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023    సంపుటి :30    సంచిక:69    పేజీలు:6    వెల: రూ.1/-


## వర్ధన్నపేట ప్రజా ఆశీర్వాద సభా స్థలిని పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, అక్టోబర్ 24: ఈ నెల 27న జిల్లాలోని భట్టుపల్లిలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్(అఓ ఐఅఖీ) వర్ధన్నపేట ప్రజా ఆశీర్వాద సభా స్థలిని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకర్గ అభ్యర్థి ఆరూరి రమేష్‌తో కలిసి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే రమేష్ వివరించగా, మంత్రి ఎర్రబెల్లి ఏర్పాట్ల విషయంలో పలు సూచనలు చేశారు.

కాగా, ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటు చేసుకున్నది. నూతన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 26న అచ్చంపేట, వనపర్తి, మునుగోడులో నిర్వహించే సభల్లో సీఎం పాల్గొననున్నారు. 27న పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేటల్లో సీఎం కేసీఆర్ సభలు జరగనున్నాయి. మిగతా సభలు యథావిధిగా జరగనున్నాయి.

## కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంట్ కోతలు తప్పవు : ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

సంగారెడ్డి, అక్టోబర్ 24: (నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్‌లోకి వలసల జోరు కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి వెల్లువలా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా ఆందోల్ నియోజకవర్గంలోని

వివిధ మండలాల నుంచి ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంట్ కోతలు తప్పవన్నారు. సాగుకు మూడు గంటల కరెంట్ చాలన్న ఆ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో దారుణం.. భార్యను హతమార్చిన భర్త

నిజామాబాద్, అక్టోబర్ 24 : జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. జీవితాంతం తోడుంటానని అగ్ని సాక్షిగా ప్రమాణం చేసిన భర్తే ఆమె పాలిట యముడయ్యాడు. కట్టుకున్న భార్యను గొంతు నులిమి హతమార్చాడు. ఎస్సై రాహుల్ తెలిపిన వివరాల ప్రకారం.. నందిపేట్ మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామానికి చెందిన నత్తి రోజా (35)ను ఆమె భర్త నత్తి సాగర్ హత్య చేశాడని తెలిపారు. రోజా, సాగర్‌కు 13 ఏండ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

పెళ్లయిన నాటి నుంచే భర్త సాగర్, అత్త పెద్దమ్మి నిత్యం శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేసేవారు. ఇదే క్రమంలో రోజాను ఎలాగైనా హతమార్చాలని పథకం వేశారు. ఆదివారం అర్ధరాత్రి రోజా నిద్రిస్తున్న సమయంలో సాగర్.. రోజాను గొంతు నులిమి హత్య చేశాడు. ఈ మేరకు రోజా కుటుంబ సభ్యుల ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు

హైదరాబాద్, అక్టోబర్ 24: (నేటినిజం ప్రతినిధి) ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభల షెడ్యూల్ లో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 26న అచ్చంపేట, నాగర్ కర్నూల్, మునుగోడులో సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. 27న పాలేరు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పర్యటించాల్సి ఉంది.

కాగా, రీ-షెడ్యూల్ ప్రకారం ఈ నెల 26న అచ్చంపేట, వనపర్తి, మునుగోడులో నిర్వహించే సభల్లో సీఎం పాల్గొననున్నారు. 27న పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేటల్లో సీఎం కేసీఆర్ సభలు జరగనున్నాయి. ఇక మిగతా సభలు యథావిధిగా జరగనున్నాయి.

**సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభల పూర్తి షెడ్యూల్ ఇదే..**

అక్టోబర్ 29 కోదాడ, తుంగతుర్తి, ఆలేరు
అక్టోబర్ 30 జుక్కల్, బాన్సువాడ, నారాయణ్‌ఖేడ్
అక్టోబర్ 31 హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ
నవంబర్ 01 సత్తుపల్లి, ఇల్లెందు
నవంబర్ 02 నిర్మల్, బాల్కొండ, ధర్మపురి
నవంబర్ 03 భైంసా(ముధోల్), ఆర్మూర్, కోరుట్ల
నవంబర్ 05 కొత్తగూడెం, ఖమ్మం
నవంబర్ 06 గద్వాల్, మఖ్తల్, నారాయణపేట
నవంబర్ 07 చెన్నూరు, మంథని, పెద్దపల్లి
నవంబర్ 08 సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి
నవంబర్ 9న రెండుచోట్ల నామినేషన్లు

## హమాస్ స్థావరాలపై విరుచుకుపడిన ఇజ్రాయెల్



న్యూఢిల్లీ, అక్టోబర్ 24:గాజాలో మిలిటెంట్ గ్రూప్ హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. 400 మిలిటెంట్ టార్గెట్లపై ఫోకస్ చేస్తూ దాడులను తీవ్రతరం చేసింది. సోమవారం రాత్రి నుంచి కొనసాగుతున్న దాడుల్లో డజన్ల కొద్దీ హమాస్ ఫైటర్లను మట్టుబెట్టామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. వీరిలో ముగ్గురు డిప్యూటీ బెటాలియన్ కమాండర్లు ఉన్నారని వెల్లడించింది.

సముద్రం నుంచి సొరంగ మార్గం ద్వారా ఇజ్రాయెల్‌లోకి చొచ్చుకువచ్చేందుకు హమాస్‌కు సహకరించే టన్నెల్‌తో పాటు మసీదుల్లో హమాస్ కమాండ్ సెంటర్లను ధ్వంసం చేశామని పేర్కొంది. మరోవైపు హమాస్‌తో యుద్ధంలో భాగంగా గాజా స్ట్రిప్‌పై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది.

యుద్ధాన్ని తదుపరి దశకు తీసుకెళ్లేందుకు అనుకూల పరిస్థితులు సృష్టించుకోవడమే లక్ష్యంగా పెట్టుకొన్నట్టు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తాజాగా వెల్లడించారు. గాజా సిటీలోని పౌరులు దక్షిణ గాజాలోకి వెళ్లిపోవాలని ఆయన మరోసారి పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు గాజాపై వైమానిక దాడులు చేస్తున్న ఇజ్రాయెల్.. హమాస్‌ను పూర్తిగా నాశనం చేసే లక్ష్యంతో తదుపరి భూతల దాడులు చేపట్టాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

**నేటి కందం- నేటికి అందం**

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



(25-10-1951 మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలు భారత దేశంలో జరుపబడిన రోజు..)

-రాధశ్రీ
సెల్:9494481210

## అధికారం మళ్లీ మనదే : మంత్రి కేటీఆర్



హైదరాబాద్, అక్టోబర్ 24: (నేటినిజం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిపిన బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం తథ్యమని మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు బొక్క సదానంద్ రెడ్డి ఆతని మిత్ర బృందం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ? ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, శాసనసభ్యులు సుధీర్ రెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఈ పార్టీలో చేరిక కావడం జరిగిందని తెలిపారు.

మేము సైతం తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విజయానికి ముందుండి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కార్తిక్ రెడ్డి, ముద్ద పవన్ తో పాటు పార్టీలో చేరిన చందు, మనీష్, హకీమ్, అంజి, తదితరులు ఉన్నారు.

## మంత్రి తలసానిని కలిసిన హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్



హైదరాబాద్, అక్టోబర్ 24: (నేటినిజం ప్రతినిధి) ఇటీవల జరిగిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎన్నికల్లో సెక్రటరీగా గెలిచిన దేవరాజ్, కౌన్సిల్ మెంబర్ సునీల్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. వీరికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. హెచ్‌సీఏను ఉన్నతంగా తీర్చిదిద్ది రాష్ట్రానికి పేరు తేసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా పోటీ చేసిన అమర్నాథ్, శేష్ నారాయణ, శివాలాల్ యాదవ్ లు కూడా మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.కాగా, ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా జగన్ మోహన్ రావు (యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ ఊఅం ప్యానెల్) విజయం సాధించారు. వైస్ ప్రెసిడెంట్ గా దళ్జిత్ సింగ్ (గుడ్ గవర్నెన్స్ ప్యానెల్), సెక్రటరీగా దేవరాజు (క్రికెట్ ఫస్ట్ ప్యానెల్), జాయింట్ సెక్రటరీగా బసవరాజు (గుడ్ గవర్నెన్స్ ప్యానెల్), ట్రెజరర్‌గా సీజే శ్రీనివాస్ రావు (యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ ఊఅం ప్యానెల్), కౌన్సిలర్‌గా సునీల్ అగర్వాల్ (క్రికెట్ ఫస్ట్ ప్యానెల్) విజయం సాధించారు. జగన్ మోహన్ రావు ఒక్క ఓటుతో హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌గా విజయం సాధించారు.

## స్త్రీ శక్తి విజయానికి సూచిక విజయదశమి- ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్, అక్టోబర్ 24: స్త్రీ శక్తి విజయానికి సూచిక విజయదశమి అని.. మహిళా జయానికి ప్రతిబింబ మని.. దసరా పండుగ అంటే.. మహిళల విజయమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళవారం నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రఘునాథ ఆలయంలో దసరా పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే గణేష్ గుప్తాలు శ్రీ రాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరికీ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈసందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ? ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పండుగలు వైభవోపేతంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడు సంబరాలు కూడా ఘనంగానే జరుగుతాయన్నారు. ఇది తెలంగాణకే గర్వకారణమన్నారు. ప్రజలు సంతోషంగా ఉంటేనే పండగలు వైభవంగా జరుగుతాయని తెలిపారు. చెడును తగ్గించి మంచి గుణాలను పెంపొందించుకోవాలనీ సూచించారు. చెడుని జయించి.. విజ యాన్ని గెలిపించుకోవడమే విజయదశమి అని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

9రోజుల పాటు బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకున్నామని, సద్దుల బతుకమ్మ సొలపుర్ లో జరపటం సంతోషాన్ని ఇచ్చిందనీ పేర్కొన్నారు. బతుకమ్మ పాట వలే శ్రీరాముని పాట కూడా చేశామనీ, ఖిల్లా రామాలయంలో ఈ పాటను ఆవిష్కరించామనీ తెలిపారు. ప్రజలకు మంచి చేసే వారికి సమున్నత స్థానం కల్పించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ మేయర్ ఆకుల సుజాత, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



నల్గొండ్,, అక్టోబర్ 24:బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా చిట్యాల మండలం వెలినినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 50 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పార్టీలో చేరిన వారిలో టేకుల మల్లారెడ్డి, టేకుల రాజిరెడ్డి, ఏనుగు అనిల్ రెడ్డి, పైళ్ల రఘువీరా రెడ్డి, సామకూరి శంకరయ్య, గోలి యాదయ్య, పైళ్ల వాసుదేవా రెడ్డి, మధుసూదన్ తదితరులు ఉన్నారు. అలాగే నార్కట్‌పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన పెద్దగౌడ్, వంగాల శంకర్ గౌడ్, ఉగ్గపల్లి శ్రీను, ఉగ్గపల్లి లోకేష్ ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## తెలంగాణలో పెరుగుతున్న చలి..!

హైదరాబాద్, అక్టోబర్ 24: (నేటినిజం ప్రతినిధి) తెలంగాణలో వాతావరణ మార్పులు కనిపిస్తున్నాయి.. రాష్ట్రంలో చలి వాతావరణం కనిపిస్తోంది. మొన్నటి వరకు పగటిపూట ఎండలతో ప్రజలు ఇబ్బందులు పడగా.. ప్రస్తుతం వాతావరణంలో మార్పు కనిపిస్తోంది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నట్టు కనిపిస్తోంది. రుతు పవనాలు తిరుగుముఖం పట్టడంతో రాష్ట్రం వైపుగా చల్లని గాలులు వీస్తున్నాయి. చాలా జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా దిగువకు చేరుకున్నాయి. కొన్ని జిల్లాల్లో ఉదయాన్నే పొగమంచు కమ్మేస్తోంది.

## ప్రశాంత్ రెడ్డి తల్లి దినకర్మలో పాల్గొన్న సభాపతి పోచారం దంపతులు

నిజామాబాద్, అక్టోబర్ 24:మంత్రి ప్రశాంత్ రెడ్డి తల్లి దినకర్మలో మంగళవారం సభాపతి పోచారం దంపతులు పాల్గొన్నారు. బాల్కొండ నియోజకవర్గం వేల్పూరులో రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తల్లి స్వర్గీయ వేముల మంజులమ్మ ద్వాదశ దినకర్మకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి, భార్య పోచారం పుష్ప పాల్గొన్నారు.

ఈసందర్భంగా స్వర్గీయ వేముల మంజులమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని, కుటుంబ సభ్యులను సభాపతి పోచారం దంపతులు పరామర్శించారు.

## సినిమాలను థియేటర్లలో చూస్తే వచ్చే కిక్కే వేరు : మంత్రి ఎర్రబెల్లి



మహబూబాబాద్, అక్టోబర్ 24:(నేటినిజం ప్రతినిధి): సినిమాలను థియేటర్లలో చూస్తే వచ్చే ఆనందమే వేరని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణంలో పునరుద్ధరించిన అశ్విని సినిమా థియేటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి 'జయం మనదే' సినిమాను కొద్దిసేపు వీక్షించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. సినిమా నిర్మాణం ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అని, జనం సినిమాలను థియేటర్లలోనే చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సినీ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ పాల పిట్ట కేసీఆర్ : మంత్రి హరీశ్ రావు



సంగారెడ్డి, అక్టోబర్ 24: (నేటినిజం ప్రతినిధి):తెలంగాణ పాల పిట్ట సీఎం కేసీఆర్. తెలంగాణలో కేసీఆర్ ఒకవైపు.. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకి ఎక్కుపెట్టిన వ్యక్తులు మరో వైపు ఉన్నారు. తేల్చుకోవాల్సింది ప్రజలేనని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యం నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విధానాల పై మంత్రి ఫైర్ అయ్యారు. ఓటుకు నోటు - నోటుకు సీటు అనే వాళ్లు, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయని వ్యక్తి తెలంగాణను ఎలా అభివృధి చేస్తారని ప్రశ్నించారు.పార్టీ ఆదేశానికి కట్టుబడి సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ సారి సంగారెడ్డిలో గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. పార్టీ పట్నం మాణిక్యం, ఆయన అనుచరులను కాపాడుకుంటున్నది. కర్ణాటక రైతులు కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేశామని అక్కడి ప్రభుత్వాన్ని తిడుతున్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు లేవు అని ప్రశ్నించారు.

దేశంలో కరెంటు కోతలు ఉంటే మనం నాణ్యమైన కరెంటు ఇస్తున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ధరణి వద్దు అంటున్నది. ధరణి వద్దు అంటే పటేల్ పట్వారీ వ్యవస్థ తెస్తారా? ధరణిలో లోపాలు ఉంటే సరి చేస్తామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ కంప్యూటర్ మా నాన్న తెచ్చాడు అన్నారు. ఇప్పుడు మేం చేసేంది కంప్యూటరీకరణ. రాష్ట్రం కేసీఆర్ చేతిలో ఉంటేనే సుభిక్షంగా ఉంటుందని మంత్రి తెలిపారు.

## రక్షణ శాఖ మంత్రి తొలగించిన చైనా.. అదృశ్యమైన రెండు నెలలకు కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24: చైనా రక్షణ శాఖ మంత్రి జనరల్ లీ షాంగ్ ఫూను జిన్‌పింగ్ సర్కార్ పదవి నుంచి తొలగించింది. ఆయన అదృశ్యమైన దాదాపు రెండు నెలల తర్వాత చైనా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. లీ షాంగ్ ఫూ ఉద్వాసనకు నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపిందని పేర్కొంది. అయితే లీ షాంగ్ ఫూను ఎందుకు పదవి నుంచి తొలగించారు? ఆయన స్థానంలో ఎవర్ని నియమించారనే విషయాలను మాత్రం బయటపెట్టలేదు.

జిన్‌పింగ్ ప్రభుత్వంలో రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న లీ షాంగ్ ఫూ అదృశ్యం కావడం రెండు నెలల కిందట కలకలం సృష్టించింది. ఆగస్టు 29న బీజింగ్‌లో జరిగిన చైనా ? ఆఫ్రికా పీస్ అండ్ సెక్యూరిటీ ఫోరంలో ఆయన చివరిసారిగా కనిపించారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) హార్డ్‌వేర్ ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించిన అవినీతి కేసులపై విచారణ జరుగుతున్న తరుణంలో ఆయన కనిపించకుండా పోవడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే లీ షాంగ్ ఫూ కనిపించకుండా పోవడానికి కొద్దిరోజుల ముందు ఇలాగే చైనా విదేశాంగ మంత్రి క్విన్ గాంగ్ అదృశ్యమయ్యారు. ఆ తర్వాత కొద్దిరోజులకే ఆయన్ను పదవిలో నుంచి తీసేసి.. ఆ బాధ్యతలను వాంగ్ యీకి అప్పగించారు. ఇప్పుడు లీ షాంగ్ ఫూ మాయమైన రెండు నెలలకు ఆయన్ను రక్షణ శాఖ మంత్రి బాధ్యతల నుంచి తొలగించారు.

# చికిత్సలేని పోలియోను టీకాతోనే తరిమేద్దాం..!

## (24 అక్టోబర్ "ప్రపంచ పోలియో నిర్మూలన దినం" సందర్భంగా)

ఒక రకమైన వైరస్ కారణంగా ఐదేండ్ల లోపు పిల్లలకు పోలియో లేదా పోలియోమైలిటిస్ వ్యాధి సోకుతుంది. పోలియో సోకిన పిల్లల్లో నాడీ వ్యవస్థ శాశ్వతంగా దెబ్బతిని, కండరాలు బిగుసుకుపోయి కదల్లేని దుస్థితిలో జీవితకాల పక్షవాత సమస్య ఉత్పన్నమై నడవలేని నిస్సహాయ స్థితి ఏర్పడుతుంది. ఎలాంటి చికిత్స అందుబాటులో లేని ఈ వ్యాధికి చిన్నతనంలో పోలియో చుక్కల టీకా మందే శరణ్యం అయ్యింది. పోలియో జబ్బు ఒకటి, రెండేళ్ళ పిల్లలకు అధికంగా వస్తుంది. కాలుషిత నీరు త్రాగడం, కాళ్ళూ చేతులు కడకపోవడం, మలం మీద వాలిన ఈగలు తిరిగి ఆహారపదార్థాల మీద వాలడం, రోగి దగ్గినపుడు లేదా తుమ్మినపుడు ఇతరులకు వ్యాపించడం, అపరిశుభ్ర ఆహారం తినడం వల్ల పోలియో వైరస్ సంక్రమిస్తుంది. అపరిశుభ్రమైన వాతావరణంలో పెరిగిన పిల్లల్లో రోగనిరోధకశక్తి బలపడే అవకాశాలు తక్కువగా ఉండడంతో పోలియో సోకే సంభావ్యత అధికంగా ఉంటుంది.

### పోలియో వ్యాధి లక్షణాలు:

పోలియో సంక్రమించిన 95 శాతం రోగుల్లో వ్యాధి లక్షణాలు కనిపించవు. కొన్ని కేసుల్లో వైరస్ తీవ్రతను బట్టి విరోచనాలు, కడుపు నొప్పి, జ్వరం, గొంతు నొప్పి, తల నొప్పి, కండరాల నొప్పి, నడుం నొప్పి, చర్మంపై దద్దుర్లు, కండరాలు బిగుసుకు పోవడం, నీరసం, పక్షవాతం, శ్వాస ఇబ్బంది లాంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. పోలియో తీవ్రత పెరిగితే కోమాలోకి వెళ్ళడం, చివరకు మరణం కూడా సంభవించవచ్చు.

### పోలియో నివారణ మార్గాలు:

పిల్లలకు మలమూత్రాల విసర్జన పట్ల శిక్షణ ఇవ్వడం, పోలియో టీకాలను వైద్యుల సూచనల మేరకు బాల్యంలోనే ఇప్పించడం, ఈగలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం, నీరు కలుషితం కాకుండా చూసుకోవడం, వ్యాధినిరోధకశక్తి పెంచుకోవడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం, పోషకాహారం ఇవ్వడం లాంటి నివారణ చర్యలతో పోలియో వ్యాప్తిని కట్టడి చేయవచ్చు.

### పోలియో టీకా ఆవిష్కరణ:

పోలియో వైరస్‌కు విరుగుడుగా జోనాస్ సాల్క్, ఆల్బర్ట్ సబిన్‌లు టీకా రూపొందించారు. ప్రపంచ ఆరోగ్య చరిత్రకు సవాలు విసిరిన మసూచి వ్యాధి నిర్మూలన తరువాత పోలియో అంతానికి తగు ముందు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతున్నది.

నేటికి పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్, నైజీరియా లాంటి దేశాల్లో పోలియో వ్యాధి ఉండటం విచారకరం. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిరంతర కృషితో పోలియో రహిత ప్రపంచం నిర్మించేందుకు పటిష్ట అడుగులు పడుతున్నాయి. 1988లో ప్రపంచవ్యాప్తంగా 3.5 లక్షల పోలియో కేసులు గుర్తించబడినవి.

### పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్:

భారత ప్రభుత్వం 1995లో 'పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్'ను ప్రారంభించింది. పోలియో వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే కృషిలో భాగంగా ప్రతియేటా 24 అక్టోబర్ రోజున "ప్రపంచ పోలియో నిర్మూలన దినం" పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం లాంటి సమస్యల నేపథ్యంలో భారత్‌లో పోలియో నిర్మూలన కష్టమని భావించారు. దీనికి తోడుగా 2009లో ప్రపంచ పోలియో కేసుల్లో 60 శాతం వరకు ఇండియాలోనే బయట పడ్డాయి. ప్రభుత్వ పట్టుదలతో 2011 తరువాత పోలియో కేసులు రిపోర్ట్ కాలేదు. ఈ ప్రయత్నాల ఫలంగా 2014లోనే ప్రభుత్వ చొరవతో పాటు డబ్ల్యూహెచ్ఓ – రోటరీ ఇంటర్నేషనల్ – యూనిసెఫ్‌ల సహకారంతో ఇండియా పోలియోరహిత దేశమని అధికారిక ప్రకటన వెలువడింది. 2020లో విశ్వవ్యాప్తంగా పోలియో టైప్–3 నిర్మూలించబడిందని ప్రకటించడం కూడా జరిగింది.

ప్రపంచ పోలియో నిర్మూలన దినం సందర్భంగా ప్రభుత్వ ప్రచారాలు, మీడియాలలో ప్రసంగాలు, రోటరీ లయన్ సభ్యుల అవగాహనా ర్యాలీలు, విద్యాలయాల్లో పోలియో సంబంధ పోటీలు, పోలియో టీకాల ఆవశ్యకత వివరణలు, పోలియోరహిత సమాజ స్థాపనకు ప్రజల్లో చైతన్య కార్యక్రమాలు లాంటివి పెద్ద ఎత్తున చేపడుతున్నారు. పోలియో నిర్మూలన యజ్ఞంలో ప్రతి ఒక్క పౌరుడు సైనికుడి వలె జాగ్రత్తలు తీసుకుంటూ, పసి పిల్లలకు సకాలంలో పోలియో టీకాలు ఇప్పించడం మరిచి పోరాదు. పోలియో వ్యాధికి చికిత్స లేదు, టీకాలు వేయిస్తూ నిర్మూలించడమే ఏకైక మార్గమని ప్రజల్లో అవగాహన కల్పిద్దాం. భయంకర పోలియో వైరస్‌ను ప్రపంచం నుంచి తరిమేద్దాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# ఈ నెల 26న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలు

**–పోలీసు శాఖ ఆధ్వర్యంలో "రక్తదాన శిభిరం", "ఓపెన్ హౌస్" కార్యక్రమాల నిర్వహణ.**

**–జిల్లా ఎస్పీ సిహెచ్. రూపేష్.**




సంగారెడ్డి అక్టోబర్ 24 (నేటి నిజం ప్రతినిధి) పోలీస్ అమరవీరుల సంస్మరణదినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఈనెల 26 నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "రక్తదాన శిభిరం", "ఓపెన్ హౌస్" కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని జిల్లా ఎస్పీ సిహెచ్. రూపేష్ తెలిపారు.

విధి నిర్వహణలో అమరులైన పోలీసు అమరవీరుల త్యాగలను గుర్తు చేసుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26 నాడు ఉదయం 9 గంటలకు పోలీసు కళ్యాణ మండపంలో రక్తదాన శిభిరం, 11 గంటలకు సంగారెడ్డి టౌన్ పోలీసు స్టేషన్ నందు వివిధ పాఠశాలకు చెందిన విధ్యార్ధిని, విధ్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కావున సంగారెడ్డి పట్టణ ప్రజలు, ఔత్సాహిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# ప్రజల ఆశీస్సులతో పదేళ్లకైనా సిఎం అవుతా ..!!

**– సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి.**

సంగారెడ్డి అక్టోబర్ 24 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి కేంద్రం లోని అంబేడ్కర్ స్టేడియం లో అట్టహాసంగా దసరా వేడుకలు నిర్వహించారు . ఈ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ నేను ఇంకా పదేళ్లకైనా సిఎం అవుతా మీ కడుపులో పెట్టుకొని కాపాడుకోండని మనసులో మాట వ్యక్తం చేశారు . ప్రజల ముందు విజయదశమి రోజు తన మనసులో మాట చెప్తున్నానన్నారు. మీరు నన్ను మున్సిపల్ కౌన్సిలర్ ని చేసింఁడు –మీరు నన్ను మున్సిపల్ చైర్మన్ చేశారు– మీ ఆశీర్వాదం తో మూడుసార్లు ఎమ్మెల్యే అయ్యాను , ఈ పదేళ్లలో నేను ముఖ్యమంత్రి అయ్యేవరకు కాపాడుకోండని ఉద్భోధించారు. విజయదశమి రోజు నా మనసులో మాట మీకు చెప్తున్నా ఆశీర్వదించండని ప్రజలని కోరారు.

# కష్టంలో ఉన్న వారికి మేమున్నామంటూ వెస్సో సంస్థ చేయూత

విజయవాడ అక్టోబర్ 24();కష్టంలో ఉన్న వారికి మేమున్నామంటూ చేయూత నిచ్చి ఆదుకుంటుంది వెస్సో సంస్థ .సంస్థ వద్ద తగిన డబ్బులు లేకపోయినా దాతలనుండి సహాయం పొంది చేయూత నిస్తుంది. కృష్ణా జిల్లా, చిలకలపూడి నివాసి, మానేపల్లి గాయత్రి (47) భర్త కరోనా సమయంలో అకాల మరణం చెందారు. వీరికి ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి. భర్త జీవించి ఉన్న సమయంలో వీరు పెద్ద అమ్మాయి పెళ్లి చేసారు. భర్త మరణానంతరం, ఆమె అనారోగ్యం పాలవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కొడుకు చేసే బిందెలు వెల్డింగ్ పని ద్వారా వచ్చే కొద్ది పాటి ఆదాయంతోనే కుటుంబ పోషణ జరుగుతుంది. ఈ నెల 26వ తారీఖున స్థానిక దేవాలయంలో వారి రెండవ కుమార్తె చి. మాధురి వివాహం జరుగనున్నది. 'విశ్వంలో విలీనం' సేవా సంస్థ స్థాపకులు, పెంట శ్రీనివాసాచారి ద్వారా తన రెండవ కూతురి వివాహానికి గాను ఆర్థిక సహాయం కొరకు వెస్సో ను ఆశ్రయించారు. గౌరవ దాతల సహకారంతో వెస్సో 42,600 రూపాయలు వధువు తల్లి గాయత్రి కి అందచేసింది. ఈ సందర్భంగా వెస్సో అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ కష్టంలో ఉన్న వధువు తల్లి కి చేయూత నిచ్చిన గౌరవ దాతలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# అన్ని ప్రధాన ఆయుధాలు & ప్లాట్‌ఫారమ్‌లు భారతదేశంలోనే తయారు చేయబడినట్లు ప్రభుత్వం నిర్ధారిస్తుంది: శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, అక్టోబర్ 24, 2023న, అరుణాచల్ ప్రదేశ్‌లోని ఫార్వర్డ్ పోస్టులను సందర్శించారు మరియు అక్కడి సాయుధ దళాల కార్యాచరణ సంసిద్ధతను ప్రత్యక్షంగా పరిశీలించారు. లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఎసి) వెంబడి ఫ్రంట్‌లైన్ స్థానాల్లో మోహరించిన దళాలతో ఆయన సంభాషించారు మరియు వారితో దసరా జరుపుకున్నారు. కఠినమైన పరిస్థితుల్లో సరిహద్దుల్లో మోహరించి, దేశం మరియు దాని ప్రజలు ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండేలా చూసే సైనికుల లొంగని ఆత్మ, అచంచలమైన నిబద్ధత మరియు అసమాన ధైర్యానికి రక్షా మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. సాయుధ బలగాలను చూసి దేశం మొత్తం గర్విస్తోందని, వారికి అండగా నిలుస్తోందని అన్నారు.

శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తవాంగ్‌లో సైనికులతో కలిసి శాస్త్ర పూజ నిర్వహించారు, అక్కడ అతను చెడుపై మంచి సాధించిన విజయాన్ని దసరా సూచిస్తుందని పునరుద్ఘాటించారు. ఆయన ప్రసంగిస్తూ వీర సాయుధ బలగాల ధర్మం, ధర్మం విజయదశమి పండుగకు సజీవ నిదర్శనమని వివరించారు.

సాయుధ బలగాల పరాక్రమం మరియు నిబద్ధత అంతర్జాతీయ వేదికపై భారతదేశం యొక్క ప్రతిష్ట పెరగడానికి మరియు ఇప్పుడు అత్యంత శక్తివంతమైన దేశాలలో ఒకటిగా ఉండటానికి ప్రధాన కారణాలలో ఒకటి అని రక్షా మంత్రి ఎత్తి చూపారు. ఇటలీలో తన ఇటీవలి పర్యటనను ఉటంకిస్తూ, రెండవ ప్రపంచ యుద్ధంలో మోంటోన్‌ను విముక్తి చేయడానికి ఇటాలియన్ ప్రచారంలో పోరాడిన నాయక్ యస్వంత్ ఘడ్గే మరియు ఇతర భారతీయ సైనికుల సహకారాన్ని గౌరవించటానికి నిర్మించిన మోంటోన్ మెమోరియల్ (పెరుజియా ప్రావిన్స్) ను తాను సందర్శించినట్లు పేర్కొన్నాడు. . ఈ స్మారక చిహ్నం వద్ద భారతీయులే కాదు, ఇటలీ ప్రజలు కూడా నివాళులు అర్పిస్తున్నారని, ఇది భారత సైనికుల ధైర్యసాహసాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని ఆయన అన్నారు.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా, దేశ భద్రతా యంత్రాంగాన్ని బలోపేతం చేయడం తప్ప మరో మార్గం లేదని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ నొక్కిచెప్పారు, స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తి ద్వారా దేశం యొక్క సైనిక పరాక్రమాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని నొక్కి చెప్పారు. "ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, రక్షణలో 'ఆత్మనిర్భర్త' దిశగా భారీ అడుగులు పడ్డాయి. ఇంతకుముందు, మేము మా మిలిటరీని అప్‌గ్రేడ్ చేయడానికి దిగుమతులపై ఆధారపడతాము. కానీ నేడు, దేశంలోనే అనేక ప్రధాన ఆయుధాలు ఉ ప్లాట్‌ఫారమ్‌లు తయారు చేయబడుతున్నాయి. విదేశీ కంపెనీలు తమ సాంకేతికతను పంచుకోవడానికి మరియు దేశీయ పరిశ్రమలతో భారతదేశంలో పరికరాలను ఉత్పత్తి చేయడానికి ప్రోత్సహించబడుతున్నాయి.

2014లో రక్షణ ఎగుమతుల విలువ సుమారు రూ.1,000 కోట్లు కాగా నేడు వేల కోట్ల విలువైన రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తున్నామని చెప్పారు.

రక్షా మంత్రి తవాంగ్ వార్ మెమోరియల్‌ను కూడా సందర్శించారు, అక్కడ అతను 1962 యుద్ధంలో అత్యున్నత త్యాగం చేసిన ధైర్యవంతులకు పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. ఆయనతోపాటు ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండే; జనరల్ ఆఫీసర్ కమాండింగ్–ఇన్–చీఫ్ (ఉాఅ–తిని–అ) ఈస్టర్న్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ ఖీఖ కలిత; ఊఅ, 4 కార్ప్స్ లెఫ్టినెంట్ జనరల్ మనీష్ ఎర్రి మరియు ఇండియన్ ఆర్మీకి చెందిన ఇతర సీనియర్ అధికారులు.

శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అస్సాంలోని తేజ్‌పూర్‌లోని 4 కార్ప్స్ ప్రధాన కార్యాలయాన్ని కూడా సందర్శించారు. పర్యటన సందర్భంగా, దేశంలోని తూర్పు వైపున ఉన్న ఒక ప్రాంతంలో మోహరించిన ఏర్పాటు యొక్క కార్యాచరణ సంసిద్ధతను ఆయన సమీక్షించారు. రక్షా మంత్రికి ఎల్ఏసితో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ఫ్రంట్‌లైన్‌లో మోహరించిన దళాల కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడానికి అత్యాధునిక సైనిక పరికరాలు మరియు సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఉపాధి గురించి వివరించబడింది. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో కార్ప్స్‌లోని అన్ని శ్రేణులు అందజేస్తున్న అద్భుతమైన సేవలను మరియు అద్భుతమైన సేవలను ఆయన ప్రశంసించారు.

# బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రచారం 3.0 యొక్క రెండవ మరియు మూడవ వారాల్లో లక్షకుపైగా ఫైళ్లను సమీక్షించింది

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:ప్రత్యేక ప్రచారం 3.0 అమలు దశ యొక్క రెండవ మరియు మూడవ వారంలో, బొగ్గు మంత్రిత్వ శాఖ దాని ఖూజలతో పాటు ప్రచారం యొక్క సన్నాహక దశలో గుర్తించబడిన వివిధ కార్యకలాపాలను నిర్వహించింది.

మంత్రిత్వ శాఖ సుమారు 50,59,012 చ.కి. అడుగులు స్క్రాప్‌ను పారవేయడం ద్వారా విస్తీర్ణం మరియు రూ.28.79 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇప్పటివరకు మొత్తం 1,08,469 ఫిజికల్ ఫైళ్లను పరిశీలించగా, 8,088 పాత ఫైళ్లను తొలగించారు. అంతేకాకుండా, 80,305 ఇ–ఫైళ్లను సమీక్షించిన తర్వాత 29,993 ఇ–ఫైళ్లు ఆన్‌లైన్‌లో మూసివేయబడ్డాయి.

బెస్ట్ ఇనిషియేటివ్‌లు: పైన పేర్కొన్న లక్ష్యాలకు అదనంగా, ప్రచారం అనేక మంచి పద్ధతులకు మార్గం సుగమం చేసింది. ఉత్తమ కార్యక్రమాలలో భాగంగా, మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఖూజలు ఈ క్రింది కార్యక్రమాలను చేపట్టాయి: –

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాల ముప్పును పరిష్కరించడానికి, ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను ఏర్పాటు చేసింది, ఇది సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను విలువైన వనరుగా మార్చింది. ప్రచారం మూడు కీలక దశల్లో అమలు చేయబడింది:

సమర్థవంతమైన వ్యర్థాల సేకరణ: ఇఅఒ ముందుగా బంకోలా ఏరియా కాలనీ నుండి ఘన వ్యర్థాలను సేకరించింది మరియు లీజు ప్రాంతం వెలుపల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడానికి నమోదిత విక్రేతలతో సహకరించింది.

వ్యర్థాల విభజన: ఇఅఒ యొక్క ప్రత్యేక బృందం ప్లాస్టిక్, కాగితం మరియు ఇతర విస్మరించబడిన వస్తువులతో సహా వివిధ రకాల వ్యర్థాలను క్రమబద్ధీకరించింది, ప్రతి పదార్థాన్ని తిరిగి ఉపయోగించినట్లు లేదా రీసైకిల్ చేయబడిందని నిర్ధారిస్తుంది.

వినూత్నమైన ప్లాస్టిక్ వ్యర్థాల ప్రాసెసింగ్: ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగకరమైన తుది ఉత్పత్తులుగా మార్చడం అత్యంత ముఖ్యమైన పద్ధతి. బంకోలా ప్రాంతంలోని ఇఅఒ యొక్క ప్లాస్టిక్ వేస్ట్ హ్యాండ్లింగ్ యూనిట్ ఈ విస్మరించిన ప్లాస్టిక్‌లను చాకచక్యంగా పేవర్ బ్లాక్‌లు మరియు ఇటుకలుగా మార్చింది, ఒకప్పుడు వ్యర్థంగా పరిగణించబడే వాటి నుండి విలువైన వనరులను సృష్టించింది.





ప్రత్యేక ప్రచారం 3.0 కింద ECL ద్వారా కొత్త కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. రాజమహల్ ప్రాంతంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, సోనేపూర్ బజారి ప్రాంతంలో అమోఈ క్యాంపు మరియు ముగ్మా ప్రాంతంలో నిర్మించబడ్డాయి.

62 స్పాట్‌లలో చేపట్టిన క్లీన్లీనెస్ డ్రైవ్‌లో అందరూ ఆకస్మిక భాగస్వామ్యంతో భారీ విజయాన్ని సాధించింది.

MCL జగన్నాథ్ ఏరియా కింద జగన్నాథ్ ఏరియా రీజనల్ స్టోర్ వద్ద అందమైన గార్డెన్ స్క్రావ్ మెటీరియల్‌తో అభివృద్ధి చేయబడింది.

పిల్లల పార్క్

ప్రత్యేక ప్రచారం 3.0 కింద, కోయిలా నగర్, ధన్‌బాద్‌లోని క్వార్టర్ నంబర్ –డి 15, సెక్టార్–3 సుందరీకరణ CMPDI రీజినల్ ఇన్‌స్టిట్యూట్–2, ధన్‌బాద్ ద్వారా చేయబడింది. ఆ–15 (GYM ), సెక్టార్ –3, కోయలా నగర్ ధన్‌బాద్ ముందు ప్రాంతం స్వింగ్‌లు అమర్చబడి పిల్లల పార్కుగా మార్చబడింది.

# 24వ డివిజన్ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు




ఖమ్మం, అక్టోబర్ 21:(నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ లో చేరిన ఖమ్మం నగరం 24వ డివిజన్ నుండి రిటైర్డ్ ఎస్ఐ ఉబ్బలపల్లి నర్సింహారావు, వారి కుమార్తె ఉబ్బలపల్లి నిరోషాతో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బీఆర్ఎస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

రానున్న ఎన్నికల్లో మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమంను ప్రజల్లోకి క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లి పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పని చేయాలని కోరారు.

# యువతకు ఇష్టమైన రవాణా మార్గంగా వందే భారత్

అమరావతి, అక్టోబర్ 24:భారతదేశం రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఆధునీకరణ సాంకేతిక పురోగతికి ఒక దీపస్తంభంగా నిలుస్తుంది. ఈ రైలు ఆధునిక డిజైన్, అగ్రశ్రేణి సౌకర్యాలు సమర్థవంతమైన సేవతో, వందే భారత్ ఎక్స్‌ప్రెస్ భారతదేశంలో రైలు ప్రయాణాన్ని కొనసాగిస్తుంది. అత్యుత్తమ ఇన్–క్లాస్ సౌకర్యాలతో నిండిన సౌకర్యవంతమైన రైలు ప్రయాణ అనుభవానికి ప్రసిద్ధి చెందిన వందే భారత్ రైళ్లు యువత శ్రామిక వర్గంలో ఇష్టపడే రవాణా మార్గంగా మారింది ప్రస్తుతం, ఐదు వందే భారత్ రైళ్లు సికింద్రాబాద్ – విశాఖపట్నంతో సహా దక్షిణ మధ్య రైల్వే అధికార పరిధిలో ప్రారంభమవుతున్నాయి.

సికింద్రాబాద్ – తిరుపతి; తిరుపతి – సికింద్రాబాద్; కాచిగూడ – యశ్వంతపూర్ (హైదరాబాద్ – బెంగళూరు); విజయవాడ –ఎంజీఆర్ చెన్నై సెంట్రల్. ఈ రైళ్లు 100 శాతం కంటే ఎక్కువ ప్రోత్సాహంతో విజయవంతంగా నడుస్తున్నాయి. దక్షిణ మధ్య రైల్వేలో బయలుదేరిన వందేభారత్ రైళ్లలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల ఇటీవలి డేటాప్రకారం, సగటున 29.08 శాతం మంది ప్రయాణికులు 25–34 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులు.

అదేవిధంగా, 35–49 సంవత్సరాల మధ్య వయస్సు పరిధిలో, సగటున 26.85 శాతం మంది ప్రయాణికులు ఇతర రవాణా మార్గాల కంటే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించేందుకు ఇష్టపడుతున్నారు. దీని ప్రకారం, దక్షిణ మధ్య రైల్వే పరిధిలో వందే భారత్ రైళ్లలో మొత్తం 56 శాతం మంది ప్రయాణికులు యువకులు, శ్రామిక వర్గాలకు చెందినవారే.

ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, సౌకర్యవంతమైన రైలు ప్రయాణ అనుభవంతోపాటు వేగం, తగ్గిన ప్రయాణ సమయం కారణంగా, వందేభారత్ రైళ్లు యువకులు మరియు శ్రామిక వర్గాలకు ఇష్టమైన రవాణా మార్గంగా మారాయని చెప్పారు. ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడానికి, రైలు ప్రయాణాన్ని మరింత చిరస్మరణీయంగా, సౌకర్యవంతంగా చేయడానికి భారతీయ రైల్వేల నిబద్ధతకు వందే భారత్ రైళ్లు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# ఢిల్లీలో వాయు కాలుష్యం.. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 309గా నమోదు

న్యూ ఢిల్లీ అక్టోబర్ 24 (ఎక్స్‌ప్రెస్ న్యూస్ );దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతరమవుతున్నది. సోమవారం ఢిల్లీలో గాలి నాణ్యత చాలా పేలవమైన కేటగిరికి చేరింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 309గా నమోదైంది. అదే సమయంలో ఢిల్లీలో ఎన్‌సీఆర్‌లో గాలి నాణ్యత పడిపోయింది. ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 322గా నమోదైందని సఫర్ తెలిపింది. పొగమంచు కారణంగా దృశ్యమానత తగ్గింది. ఢిల్లీలోని ఆనంద్ విహార్, హసన్‌పూర్ డిపో, తొమ్మిదో నెంబర్ జాతీయ రహదారి పొగ మంచు భారీగా పేరుకుపోయింది. ఫలితంగా రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనాలు సైతం కనిపించడం లేదు. అలాగే నెహ్రూ పార్క్, తీన్‌మూర్తి మార్గ్ చుట్టపక్కల ప్రాంతాల్లోను పొగమంచు కమ్మేసింది. ఇండియా గేట్, డ్యూటీ పత్‌లోనూ పొగమంచు పేరుకుపోయింది. మరో వైపు ఢిల్లీలో పెరుగుతున్న కాలుష్యం మధ్య పర్యావరణశాఖ మంత్రి గోపాల్‌రాయ్ అధికారులతో తెలిపారు. దేశ రాజధానిలో చలి పెరుగుతోందని, గాలి వేగం తగ్గిందని పేర్కొన్నారు. ఢిల్లీలో రెండోగ్రాఫ్ అమలు చేసేందుకు అన్నిశాఖల అధికారులతో సోమవారం మంత్రి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. అయితే, ఇప్పటికే పొరుగు రాష్ట్రాల మంత్రులతో మాట్లాడి.. వరి కొయ్యలు, పొట్టు, వ్యర్థాలను తగులబెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే, ఇండియా గేట్ పలువురు మాట్లాడుతూ 10–12 నుంచి నుంచి ఢిల్లీలో కాలుష్యం పెరుగుతోందన్నారు. పొగదట్టంగా ఉందని.. పరిస్థితి ఏమాత్రం బాగోలేదన్నారు. సైక్లిస్టులంతా మాస్క్‌లతోనే తిరుగుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే సైకిల్ తొక్కడం మానేసి ప్రత్యామ్నాయంగా వ్యాయామాలు చేస్తామని సైక్లిస్ట్ తెలిపారు.

# క్యాన్సర్ పేషెంట్ల కోసం స్పెషల్ ..'ఆత్మన్ మ్యాట్రిమోనియల్'

హైదరాబాద్, అక్టోబర్ 24: (నేటినిజం ప్రతినిధి) లక్షల జీతం, లక్షణమైన కుటుంబం ఉన్న వారికే సరైన తోడు దొరకడం కష్టం అవుతున్న నేటి కాలం లో క్యాన్సర్ లాంటి తీవ్ర వ్యాధుల నుంచి కోలుకున్నవారికి, ఇప్పటికీ దీర్ఘకాలిక రుగ్మతలతో పోరాడుతున్నవారికి జీవిత భాగస్వామి లభించడం అసాధ్యమైన వ్యవహారమే. చూసిచూసి ఎవరు మాత్రం ధైర్యం చేస్తారు? అంతమాత్రాన ఆ జీవితాలు ఒంటరిగా గడిచిపోవాల్సిందేనా? 'లేదు.. లేదు. వేమున్నాం' అంటున్నాయి 'ఆత్మన్ మ్యాట్రిమోనియల్' లాంటి ఆన్‌లైన్ వివాహ వేదికలు.

ఎనిమిదేండ్ల కింది ముచ్చట? అప్పటికే నీల్‌కు (మారుపేరు) ముప్పయ్యేండ్లు దాటాయి. సంబంధాలు చూస్తున్నారు. తమ కొడుకు పెండ్లి అంత సులువైన పని కాదని అతని తల్లిదండ్రులకూ తెలుసు. నీల్ ఐటీ రంగంలో పెద్ద స్థాయిలో ఉన్నాడు. కానీ ఎంటెక్ చదువుతున్నప్పుడే హాడ్కిన్స్ లింఫోమా అనే క్యాన్సర్ బారిన పడ్డాడు. దాంతో ఆ ఇరవై మూడేండ్ల యువకుడి జీవితం ఒక్కసారిగా తలకిందులైపోయింది. ఐదేండ్లపాటు చికిత్స తీసుకున్నాడు. చాలా డబ్బు ఖర్చయ్యింది. దీనివల్ల, నీల్ వివాహ ప్రయత్నం వాయిదా పడింది. తన దోస్తులతో పోలిస్తే ఆలస్యంగా ఉద్యోగ జీవితం మొదలుపెట్టాడు. అలా 30వ ఏట పెండ్లి ప్రయత్నాలు ప్రారంభించాడు. మ్యారేజ్ బ్యూరోలు, ఆన్‌లైన్ వివాహ వేదికల్లో వివరాలు నమోదు చేసుకున్నాడు. అయితే తనకు పెండ్లి కూతురు దొరకడం కష్టమేనని నీల్‌కు తెలుసు. దానికి మానసికంగా సంసిద్ధంగా ఉన్నాడు కూడా. "నేను దేన్నీ దాచి ఉంచాలని అనుకోలేదు. క్యాన్సర్ నుంచి కోలుకున్నానని నా బయోడేటాలో స్పష్టంగా పేర్కొన్నాను" అంటాడు నీల్. అయితే, దాదాపు ఏడేండ్లపాటు నీల్ ప్రొఫైల్ పట్ల ఎవ్వరూ ఆసక్తి చూపలేదు. పోనీ తన లాంటి వాళ్లే ఎవరైనా దొరుకుతారేమోనని ఆదిశగా ప్రయత్నం మొదలుపెట్టాడు. మొత్తానికి ఎనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత నీల్ ఆశ ఫలించింది. తనలాగే క్యాన్సర్‌ను జయించిన రియాతో (మారుపేరు) అతని పెండ్లయింది. అందుకే "క్యాన్సర్ ఏదైనా సరే మీరు జీవితం గడిపేయవచ్చు. కానీ, పెండ్లి అంతకంటే ముఖ్యమైంది. తగిన తోడు ఉండాల్సిందే'' అంటాడు నీల్. అసాధ్యమనుకున్న పనిని సుసాధ్యం చేసిపెట్టిన సంస్థ 'ఆత్మన్ మ్యాట్రిమోనియల్' వెబ్‌సైట్. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న, కోలుకుంటున్నవారికి సరైన తోడును వెతికి పెట్టే భారాన్ని తలకెత్తుకున్న ఈ సంస్థ పుట్టుక కథ గురించి తెలుసుకోవాల్సిందే.

సొంత అనుభవంతో

'ఆత్మన్ మ్యాట్రిమోనియల్' వెబ్‌సైట్ క్యాన్సర్, హెచ్ఐవీ, తలసేమియా, మధుమేహం, ఇతర అనారోగ్యాలు ఉన్నవాళ్లకు జీవిత భాగస్వాములను వెతికిపెడుతుంది. సుప్రియ షిండే, రాహుల్ షిండే దంపతులు దీనిని ప్రారంభించారు. ఈ దంపతులు తమ దగ్గరికి వచ్చేవారికి కౌన్సెలింగ్ కూడా ఇస్తారు. పెండ్లయిన 15 రోజులకే రాహుల్‌కు క్రానిక్ మైలాయిడ్ లుకేమియా (సీఎంఎల్) అనే రక్త క్యాన్సర్ నిర్ధారణ అయ్యింది. దాంతో కొంతకాలానికి తన భర్త క్షేమం కోసం సుప్రియ ఇతర క్యాన్సర్ రోగులు, వారి కుటుంబసభ్యులతో సంప్రదింపులు మొదలు పెట్టింది. వారి అనుభవాలను అర్థం చేసుకుని భర్తకు సపర్యలు చేసింది. పుణెలోని దీనానాథ్ మంగేష్కర్ హాస్పిటల్ అండ్ రీసెర్చి సెంటర్‌లో కౌన్సెలింగ్ సెషన్లకూ హాజరయ్యింది. విస్తృత అధ్యయనం తర్వాత తమలాంటి వారికి సాయం చేసే సంస్థలు అంతగా లేవని రాహుల్, సుప్రియ గుర్తించారు. అలా ఇతరుల సహాయం కోసం చూడకుండా.. సొంతంగా ఏదైనా చేయాలని సంకల్పించుకున్నారు. అలా మొదలైందే 'ఆత్మన్ మ్యాట్రిమోనీ' వెబ్‌సైట్. దీని ప్రధాన కార్యాలయం పుణెలో ఉంది. వెబ్‌సైట్‌లో పేరు, వివరాలు నమోదు చేసుకున్నవారికి మొదట కౌన్సెలింగ్ ఇస్తారు. ఏ జంటకైనా కలిసి ఉండటం ఇష్టమైతే తమ అభిప్రాయాలు, ఆరోగ్య వివరాలను పంచుకునే అవకాశం ఇస్తారు. ఆ జంట పెండ్లికి సమ్మతిస్తే ఇద్దరి తరఫు డాక్టర్లతో రెండు కుటుంబాలతో సమావేశం ఏర్పాటు చేస్తారు. అలా ఒకరి గురించి ఒకరికి పూర్తి అవగాహన, నమ్మకం కుదిరిన తర్వాత పెండ్లి జరిపిస్తారు. అలా ఇప్పటివరకు ఎంతోమంది దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవాళ్లు, వాటిని జయించి కోలుకున్న వాళ్లు ఒక్కటయ్యారు. కాకపోతే పేర్లు నమోదు చేసుకుంటున్న అమ్మాయిల సంఖ్య తక్కువగా ఉంటున్నది. "నిజమే. ఈ ధోరణి కొంతబాధగా అనిపిస్తున్నది. అమ్మాయిల ఆరోగ్య వివరాలు చెప్పడానికి కుటుంబసభ్యులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో సరైన సంబంధాలు అందించలేకపోతున్నాం" అంటారు సుప్రియ.

మరో సంస్థ 'డివైన్ రిలేషన్స్'

'డివైన్ రిలేషన్స్' అనే వెబ్‌సైట్ కూడా దీర్ఘకాలిక వ్యాధులతో పోరాడుతున్న వారికి, వాటినుంచి కోలుకున్న వారికి అన్ని విధాలుగా తగిన సహాయం అందిస్తున్నది. దీనికి ఓ తండ్రి బాధ నేపథ్యంగా నిలవడం గమనార్హం. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్- కలకత్తా పట్టభద్రుడైన వివేక్ శర్మ దీన్ని ప్రారంభించాడు. 2014లో వివేక్ ఐదేండ్ల కొడుకు అమోఘ్ మెదడులో రక్తస్రావమై చనిపోయాడు. దానికి కారణాలు తెలియదు. దాంతో ఆయన ముంబయిలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లల కుటుంబసభ్యులకు సాయం చేయడానికి, తమలాంటి వాళ్లు ఒకరినొకరు కలుసుకోవడానికి డివైన్ రిలేషన్స్ ప్రారంభించాడు. 2016లో అమోఘ్ పుట్టినరోజు నవంబర్ 4న డివైన్ రిలేషన్స్ పురుడు పోసుకుంది.

# మహువ మొయిత్ర నా బిడ్డ లాంటింది

## -లీక్డ్ ఫొటోలపై శశి థరూర్

న్యూఢిల్లీ అక్టోబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: డబ్బులు తీసుకుని ప్రశ్నలు అడగటం సహా పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీ ఎంపీ మహువ మొయిత్రతో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కలిసిఉన్న ఫొటోలు లీక్ అవడం దుమారం రేపింది. లీక్డ్ ఫొటోలపై ఎంపీ శశి థరూర్ రియాక్టయ్యారు. మహువ మొయిత్రతో డిన్నర్ పార్టీలో తాను కలిసున్న ఫొటోలంటూ ఆన్‌లైన్‌లో వైరల్ చేస్తుండటంపై శశి థరూర్ మండిపడ్డారు. ఇవి దిగజారుడు రాజకీయాలని కొట్టిపారేశారు. ఈ ఫొటోలు తాను బిడ్డగా పిలిచే మొయిత్ర బర్త్‌డే వేడుకలకు సంబంధించినవని వివరణ ఇచ్చారు. ఈ ఫొటోలకు వారు "రహస్య భేటీ" రంగు పులిమేలా స్కెచ్ వేశారని మండిపడ్డారు. కేరళలోని కొట్టాయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను మొయిత్ర బర్త్‌డే పార్టీకి హాజరయ్యానని, ఈ వేడుకల్లో దాదాపు 15 మంది పాల్గొన్నారని శశి థరూర్ చెప్పుకొచ్చారు. తన సోదరిని కూడా ఆహ్వానిస్తే ఆమె కూడా పాల్గొన్నారని అన్నారు. మహువ మొయిత్ర తన కంటే వయసులో దాదాపు 20 ఏండ్లు చిన్న అని, ఆమెను తాను బిడ్డలాగా చూస్తానని చెప్పారు. ఈ ఫొటోల్లో ఇతరులను చెరిపేసి తమ మధ్య రహస్య భేటీ జరిగిందని వక్రీకరించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఇది సీక్రెట్ మీటింగ్ కాదని, ఆమె బర్త్‌డే వేడుకలకు సంబంధించిన ఫొటోలను ఇలా ఏమార్చారని శశి థరూర్ పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేసేందుకే తాను ప్రాధాన్యత ఇస్తానని, ఇలాంటి ట్రోల్స్‌ను పట్టించుకోనని అన్నారు.

# ప్రగతి భవన్‌లో ఘనంగా విజయదశమి వేడుకలు



హైదరాబాద్ అక్టోబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: విజయదశమి వేడుకలు సోమవారం ప్రగతి భవన్‌లో ఘనంగా జరిగాయి. దసరా పండుగను పురస్కరించుకుని తొలుత ప్రగతి భవన్‌లోని నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సమేతంగా వేదపండితుల మంత్రోచ్ఛరణాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం సతీమణి శోభమ్మ, కుమారుడు మంత్రి కేటీఆర్, కోడలు శైలిమ, మనుమడు హిమాన్షు పాల్గొన్నారు. అనంతరం శమిపూజ నిర్వహించారు. ఇందులో భాగంగా సాంప్రదాయ పద్ధతిలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు, విజయాలు సిద్ధించాలని ఆశీర్వచనం ఇచ్చారు. శుభసూచకంగా భావించే పాలపిట్టను సీఎం దర్శనం చేసుకున్నారు. సాంప్రదాయం ప్రకారం దసరా నాడు ప్రత్యేకంగా నిర్వహించే వాహన పూజలో మనుమడు హిమాన్షును తోడ్కొని సీఎం పాల్గొన్నారు. అనంతరం సాంప్రదాయ పద్దతిలో వేదపండితులు నిర్వహించిన ఆయుధ పూజలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పూజాకార్యక్రమాలు ముగిసిన అనంతరం ప్రగతి భవన్ అధికారులు, సిబ్బంది కేసీఆర్ నుంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అందరికీ సీఎం కేసీఆర్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని అమ్మవారిని సీఎం ప్రార్థించారు.

# ఉరి సెక్టార్‌లో చొరబాటుకు ఉగ్రవాదుల యత్నం..

## -కాల్చిపడేసిన సైన్యం.. పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం

న్యూ ఢిల్లీ అక్టోబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఉత్తర కశ్మీర్ బారాముల్లా జిల్లాలోని ఉరి సెక్టార్‌లో ఉగ్రవాదుల చొరబాటు ప్రయత్నాలను భారత భద్రతా దళాలు భగ్నం చేశాయి. పాక్‌కు చెందిన ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. కాల్పులు తర్వాత సంఘటనా స్థలంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సంఘటనా స్థలం నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఘటనలో మరో ఇద్దరు ఉగ్రవాదులు గాయపడ్డట్లు సమాచారం. ప్రతికూల వాతావరణం నేపథ్యంలో ఆపరేషన్‌ను నిలిపివేశారు. రక్షణశాఖ అధికార ప్రతినిధి తెలిపిన వివరాల ప్రకారం.. నియంత్రణ రేఖ మీదుగా భారీగా ఆయుధాలతో ఉగ్రవాదుల బృందం చొరబాటుకు ప్రయత్నిస్తున్నట్లుగా భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో దళాలు యాంటీ ఇన్‌ఫిల్ట్రేషన్ గ్రిడ్‌ను పటిష్టం చేశారు. ఎడతెరిపి లేని వర్షం, తక్కువ దృశ్యమానత ఉండడంతో సాయుధ ఉగ్రవాదులు నియంత్రణ రేఖగుండా చొరబాటుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో బలగాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగాయి. ఇందులో ఇద్దరు ఉగ్రవాదులు మరణించారని.. మిగతా ఉగ్రవాదులు వారి మృతదేహాలను తీసుకొని అక్కడి నుంచి తప్పించుకుపోయారని అధికారి ప్రతినిధి పేర్కొన్నారు. రాత్రంతా ఆ ప్రాంతంలో నిఘా వేసి ఉంచామని పేర్కొన్నారు. మరికొందరు ఉగ్రవాదులు తీవ్రంగా గాయపడి ఉంటారని, సంఘటనా స్థలంలో ఆయుధాలన్నీ రక్తంతో తడిసిపోయాయని పేర్కొన్నారు.

# చింత ప్రభాకర్‌కే పట్నం మాణిక్యం మద్దతు



సంగారెడ్డి అక్టోబర్ 24 (నేటి నిజం ప్రతినిధి) భారాస పార్టీ అదేశానికి కట్టుబడి చింతా ప్రభాకర్‌కు అండగా ఉంటామని పట్నం మాణిక్యం భరోసా ఇచ్చారు. సోమవారం సంగారెడ్డి వచ్చిన మంత్రి హరీష్ రావు పట్నం మాణిక్యం నివాసం లో సమావేశమయ్యారు. హరీష్ రావు మాట్లాడుతూ ఈ సారి సంగారెడ్డిలో గులాబీ జెండా ఎగురవేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. డిసిసిబి ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం ఆయన అనుచరులను కాపాడుకుంటాం అన్నారు. తెలంగాణ పాల పిట్ట కేసీఆర్ , తెలంగాణలో కేసీఆర్ ఒకవైపు, తెలంగాణ ఉద్యమకారులు పై తుపాకీ పట్టిన వ్యక్తులు మరో వైపు. ఓటుకు నోటు-నోటుకు సీటు అనే వాళ్ళు కాంగ్రెస్ పార్టీ అన్నారు . ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయని వ్యక్తి తెలంగాణను ఎలా అభివృధి చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం కెసిఆర్ చేతిలో ఉంటేనే సుభిక్షంగా ఉంటుంద న్నారు. కర్ణాటక రైతులు తమ ప్రభు త్వాలను తిట్టుకుంటున్నారు. ఇక్కడ పథకాలు అక్కడ ఉన్నాయా? అని ప్రశ్నించారు. మతం- మంటలు కాం గ్రెస్ చరిత్ర, దేశంలో కరెంటు కోత లు ఉంటే మనం నాణ్యమైన కరెం టు ఇస్తున్నాం. ధరణి వద్దు అంటే పటేల్ పట్వారీ వ్యవస్థ తెస్తారా? అని ప్రశ్నించారు .దరణిలో లోపాలు ఉంటే సరి చేస్తా మని చెప్పారు .రాహుల్ గాంధీ కం ప్యూటర్ మా నాన్న తెచ్చాడు అన్నారు, ఇప్పుడు మేం చేసేంది కంప్యూటరీ కరణ అని హరీష్ రావు వ్యక్తం చేశారు.

# బీజేపీకి నటి గౌతమి తాడిమల్ల రాజీనామా

న్యూఢిల్లీ అక్టోబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: భారతీయ జనతా పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. నటి గౌతమి తాడిమల్ల బీజేపీకి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని ఆమె ఎక్స్(ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. రాజీనామా లేఖను కూడా షేర్ చేశారు. అయితే తనను మోసం చేసిన వ్యక్తికి బీజేపీ నాయకులు సహకరిస్తున్నారని, అందుకే బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు గౌతమి తన లేఖలో పేర్కొన్నారు.ఇవాళ నేను తన జీవితంలో ఊహించలేని సంక్షోభంలో ఉన్నాను. బీజేపీ అగ్ర నాయకత్వం నుంచి తనకు ఎలాంటి మద్దతు లేదు. అంతే కాకుండా తనను మోసం చేసిన వ్యక్తికి బీజేపీ నాయకత్వం మద్దతు ఇస్తుంది. తనను ఎవరూ వంచించలేరని ఆమె పేర్కొన్నారు.గత 25 ఏండ్ల నుంచి బీజేపీ కోసం ఎంతో కష్టపడ్డాను అని గౌతమి తెలిపారు. చాలా బాధతో రాజీనామా చేస్తున్నట్లు ఆమె పేర్కొనారు. రాజీనామా లేఖను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, తమిళనాడు పార్టీ యూనిట్ చీఫ్ కే అన్నమలైకు పంపారు. తన ప్రాపర్టీ, నగదు విషయంలో తనను మోసం చేసి సీ అలగప్పన్‌కు బీజేపీ నేతలు కొందరు సహకరిస్తున్నారని, అది ఎంత వరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు. న్యాయం కోసం పోరాడుతనని నటి గౌతమి స్పష్టం చేశారు.

# ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా రంగంలోకి అగ్రనేతలు

హైదరాబాద్ అక్టోబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : తెలంగాణ అసెంబ్లీ ఎన్నిక ల్లో బీజేపీ పార్టీ దూకుడు పెంచింది. ఈ ఎన్నికల్లో అగ్ర నాయకుల చరిష్మాను వాడుకునేందుకు పావులు కదుపుతోంది. ప్రణాళికలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో 5 నుంచి 10 సభలు ఏర్పాటు చేసేలా ప్లాన్ చేస్తున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా , నడ్డాల 15కు పైగా సభలు ఉండేలా చూస్తున్నారు. ప్రచారం కోసం నాలుగు హెలికాప్టర్లను బీజేపీ పార్టీ కిరాయికి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27, 28, 29, 31 తేదీల్లో బీజేపీ అగ్ర నేతల విస్తృత ప్రచారం చేయనున్నట్లు సమాచారం. ఎన్నికల ప్రచారంలో యడ్యూరప్ప, దేవేంద్ర ఫడ్నవిస్, అర్జున్ ముండా, చిరాగ్ పాశ్వాన్, కేంద్ర మంత్రులు, జాతీయ నేతలు తెలంగాణ రాష్ట్రంలో ఆయా జిల్లాల్లో పర్యటించనున్నారు. అగ్ర నేతల పర్యటనల కోసం బీజేపీ నేతలు పలు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# కుల దేవతలకు ప్రత్యేక పూజలు- అత్తమామల సమాధి వద్ద నివాళులు

అమరావతి, అక్టోబర్ 21:నారావారిపల్లెలో తమ కులదేవతలైన గంగమ్మ, నాగాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి.. అనంతరం అత్తమామలు ఖర్జూర నాయుడు, అమ్మణమ్మ సమాధుల వద్ద నివాళులు అర్పించారు. ఆమె ఇవాళ ఉదయం తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్న అనంతరం నారావారిపల్లెకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నారావారిపల్లిలో గ్రామస్తులు, మహిళలు భువనేశ్వరిని కలిశారు. చంద్రబాబు అరెస్ట్ పై ఆవేదన వ్యక్తం చేసిన వారు త్వరలో మంచి జరుగుతుందని, ధైర్యంగా ఉండాలని ఆమెకు సూచించారు.

# జిల్లా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, అక్టోబర్ 22 (నేటి నిజం ప్రతినిధి) దసరా పండగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

జగజ్జనని మాతా దుర్గాదేవి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో ఆనందంగా ఉండాలని కోరారు. ఈ విజయదశమి అందరికీ విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు.అందరూ శాంతియుతంగా ఆనందోత్సాహాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలన్నారు.

నవంబర్ 30న జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# బీసీ అభ్యర్థులకు బీఆర్ఎస్ కంటే ఎక్కువ స్థానాలు

## -ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాము

## - కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే



న్యూఢిల్లీ అక్టోబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): వార్ రూమ్‌లో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆదివారం ఉదయం సమావేశం అయ్యారు. తెలంగాణ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ నేతృత్వంలో ఈ భేటీ జరుగుతోంది. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రెండో విడత అభ్యర్థులపై మరోసారి కసరత్తును ప్రారంభించారు. నిన్న (శనివారం) దాదాపు 6 గంటల పాటు నేతలు సమావేశమయ్యారు. అయినా టికెట్ల పంచాయితీ కొలిక్కిరాలేదు. దీంతో మళ్లీ ఈరోజు భేటీ అయ్యారు. 26వ తేదీలోగా అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించనుంది.

కాగా బీసీ అభ్యర్థులకు బీఆర్ఎస్ కంటే ఎక్కువ స్థానాలు కేటాయించి.. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే చెప్పారు. బీసీలతో పాటు అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని చెప్పారు. తదుపరి జాబితా కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు అంశంపై శనివారం ఢిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కాంగ్రెస్ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఆరు గంటలకు పైగా జరిగిన ఈ భేటీలో తెలంగాణ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మాణిక్‌రావు ఠాక్రే విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశం తర్వాతే రెండో జాబితా ప్రకటిస్తామని, సీఈసీ ఎప్పుడు పిలిస్తే అప్పుడు తాము హాజరవుతామన్నారు. సీఈసీ భేటీ తర్వాతే ఫైనల్ లిస్ట్ వస్తుందని చెప్పారు. మొత్తం 119 నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిని సమీక్షించామన్నారు. ఏ నియోజకవర్గంపై చర్చ అవసరం అనుకుంటే దానిపై స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ సంబంధిత నేతలను పిలిచి మాట్లాడతారని అన్నారు. ఒక నియోజకవర్గంలో ఒక్కరే పోటీచేస్తారు కాబట్టి మిగతావారు అర్థం చేసుకుని సహకరించాలని చెప్పారు. అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీలో పనిచేసే వారంతా కట్టుబడి ఉంటారని.. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థులు, ఆశావహులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పని చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాహుల్ బస్సు యాత్రపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చి పదేళ్లయినా ఇచ్చిన హామీలు పూర్తి చేయలేదు కాబట్టి.. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకున్నారని మాణిక్‌రావ్ ఠాక్రే ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీకి ఎంత మంది అభ్యర్థులు ఉన్నారో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వామపక్ష పార్టీలతో పొత్తులపై చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గ్లోబల్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలి

## -వార్ రూం ఇన్చార్జిల సమావేశంలో నేతలకు సూచించిన మంత్రి హరీష్ రావు

హైదరాబాద్ అక్టోబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ లో బీఆర్ఎస్ పార్టీ నేతలు కీలక సమావేశం అయ్యారు. ఈ భేటీలో మంత్రి హరీష్ రావు ఎంపీ నామా నాగేశ్వరరావు పార్టీ నియోజకవర్గాల ఎన్నికల ఇన్చార్జిలు, వార్ రూం ఇన్చార్జిలు పాల్గొన్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, మేనిఫేస్టోను ఇంటింటికి తీసుకెళ్ళె అంశంపై మంత్రి హరీష్ రావు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టాలని నేతలకు సూచించారు. మూడోవ సారీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారంలోకి రాబోతున్నారని అన్ని సర్వేలు చెప్తున్నాయన్నారు. నేతలందరూ సీరియస్‌గా నెల రోజులు కష్ట పడాలని, అవసరం అయితే ఎక్కడ అవసరం ఉంటుందో అక్కడ రాత్రుళ్ళు కూడా నేతలు పడుకోవాలని సూచించారు. ఒక ప్లాన్ ప్రకారం అందరూ ముందుకు వెళ్లాలన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలముందుకు బలంగా తీసుకు పోవడంలో కొంత వెనుక బడుతున్నామన్నారు.

# ఈవీఎం మెషిన్లకు పోలీసులు సంపూర్ణ రక్షణ కల్పించాలి

## - జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోవూరి సత్యనారాయణ గౌడ్

సంగారెడ్డి అక్టోబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఈవీఎం మెషిన్లకు పోలీసులు సంపూర్ణ రక్షణ కల్పించాలని సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ఆశ్రయించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 30న జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అన్ని పోలీస్ స్టేషన్లో ఈవీఎం మిషన్లకు సీసీటీవీ కెమెరా మరియు సాటిలైట్ న్యూస్ ఛానల్‌ల పర్యవేక్షణకు సహకరించే విధంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి పత్రాలను అందజేశారు. ఇట్టి విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో శాంతిభద్రతలను కాపాడే పోలీసులు ఈవీఎం మెషిన్ల టకు సంపూర్ణ భద్రత కలిగించే విధంగా మెదలాలని విజ్ఞప్తి చేశారు. సదాశివపేట పట్టణం పోలీస్ స్టేషన్ను ఆశ్రయించి విజ్ఞప్తి పత్రం అందజేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం చైర్మన్ ఉదయ్ కుమార్ నేత, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్, సదాశివపేట మండల బీసీ నాయకులు జావిద్, రాములు మరియు బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.






# ఆయుధ పూజకు అధిక ప్రాముఖ్యత.. ఏఆర్ అదనపు ఎస్పీ శేఖర్



అమరావతి, అక్టోబర్ 24: ఆయుధ పూజకు అధిక ప్రాముఖ్యత ఉందని ఏఆర్ అదనపు ఎస్పీ శేఖర్ అన్నారు. దేవి శరన్నవరాత్రులు ముగింపు రోజైన విజయదశమి రోజు ఏలూరు జిల్లా ఏ.అర్ హెడ్ క్వార్టర్ నందు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఆదేశాలపై ఆయుధ పూజా కార్యక్రమాన్ని ఏఆర్ అదనపు ఎస్పీ శేఖర్ ఆయుధ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఆర్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ పురాణా కాలాల నుండి ఆయుధ పూజకి అతి ప్రాముఖ్యత కలిగినటువంటిదని, దుష్టశిక్షణ శిష్ట రక్షణ కోసం అమ్మవారు కరుణా కటాక్ష విక్షణను జిల్లా ప్రజలపై ఉంచి ప్రతి ఒక్కరూ సుభిక్షంగా పాడిపంటలతో పిల్లాపాపలతో కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా ఉండాలని ఏఆర్ అదనపు ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్అర్ఐ పవన్ కుమార్, అర్ఎస్ఐ నరేంద్ర, ఏఅర్ఎస్ఐ కడలి శ్రీను, రవీంద్ర రాజేంద్ర వేంకటేశ్వర రావు, ఏఆర్ఎస్ఐ శెట్టి, డీడీ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ వర్సెస్ ఈటల.. గజ్వేల్‌లో ఈసారి టఫ్ ఫైట్..!

హైదరాబాద్ అక్టోబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఒకప్పటి టీఆర్ఎస్ పార్టీలో నంబర్-1, నంబర్-2 వ్యక్తులుగా చక్రం తిప్పిన సీఎం కేసీఆర్, బీజేపీ నేత ఈటల రాజేందర్ నేడు ప్రత్యర్థులయ్యారు. గజ్వేల్‌లో ఇద్దరి మధ్య పోటీ ఖరారైంది. బీజేపీ అభ్యర్థుల మొదటి జాబితాలో ఈటల రాజేందర్‌కు అధిష్ఠానం రెండు స్థానాలు కేటాయించింది. ఒకటి ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న హుజురాబాద్.. కాగా సీఎం కేసీఆర్ నియోజకవర్గం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ రెండవది. హుజురాబాద్ సంగతి పక్కన పెడితే గజ్వేల్‌లో పోరు కన్ఫార్మ్ అయ్యింది. కేసీఆర్‌పై పోటీ చేసి గెలుస్తానని ఈటల రాజేందర్ వ్యక్తిగతం సవాల్ చేశారు. అనుకున్నట్టుగానే అధిష్ఠానం వద్ద సీటును కూడా కన్ఫార్మ్ చేసుకున్నారు. అహంకారం, ఆత్మగౌరవానికి మధ్య జరిగే యుద్ధంలో కేసీఆర్‌తో అమీతుమీ తేల్చుకుంటానని ఈటల సవాలు విసురుతున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో సామాజిక సమీకరణాలను ఈటల విశ్వసిస్తున్నారు. ముదిరాజ్ సహా బీసీ సెక్షన్ల ప్రజలు మద్దతుపై ఆయన ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిసారించారు. ఈటల రాజేందర్‌కు ఏవిధంగా చెక్ పెట్టొచ్చనే అంశాలపై దృష్టి సారించారు. ఈ మేరకు స్వయంగా ఆయనే రంగంలోకి దిగారు. 2 రోజుల క్రితం నియోజకవర్గంలో సొంత పార్టీ నేతలు, పెద్దలతో కేసీఆర్ సమావేశమయ్యారు. "ఎంత మెజారిటీతో గెలిపిస్తారో మీ దయ.." అంటూ కేసీఆర్ వ్యాఖ్యానించారు. దీనిని బట్టి చూస్తే కామారెడ్డిలో పోటీతో పాటు గజ్వేల్‌ను కూడా కేసీఆర్ ప్రతిష్టాత్మంగా తీసుకున్నట్టు స్పష్టమవుతోంది. ఇంకా చెప్పాలంటే ఈటల పోటీ చేస్తుండడంతో మరింత పకడ్బందీగా వ్యవహరించాలని నిర్ణయించినట్టు రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# 'ఇండియా' కూటమితో సమాజ్‌వాదీ పార్టీ సంబంధాలు కొనసాగించేనా?

న్యూఢిల్లీ అక్టోబర్ 24(ఎక్స్ ప్రెస్ న్యూ స్);: లోక్‌సభ ఎన్నికల కోసం బీజేపీపై పోరాటానికి ఏర్పడిన 'ఇండియా' కూటమితో సమాజ్‌వాదీ పార్టీ సంబంధాలు కొనసాగించే అవకాశాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. గత మూడు రోజులుగా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పిస్తున్న ఎస్‌పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ తాజాగా సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ ఈ అనుమానాలను మరింత పెంచుతోంది. ఈ పోస్ట్‌లో ఆయన తిరిగి పీడీఏ ప్రస్తావన చేశారు. 'ఇండియా' కూటమి ఊసెత్తలేదు. పీడీఏ అంటే వెనుకబడిన వర్గాలు దళిత్ మైనారిటీలు అని అర్థం.ఇండియా కూటమిలో భాగస్వామి అయిన సమాజ్‌వాదీ పార్టీకి మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 6 సీట్లు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని చెప్పిన కాంగ్రెస్ తమకు మొండిచేయి చూపించిందంటూ అఖిలేష్ యాదవ్ ఇటీవల సంచలన ఆరోపణలు చేశారు. 18 నియోజకవర్గాల్లో ఇప్పుడు ఇరుపార్టీల అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఈ క్రమంలో అఖిలేష్ యాదవ్ ఆదివారంనాడు ఒక ఫోటోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. అందులో సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్త ఒకరి వీపుపై పార్టీ రంగు ఎరువు, ఆకపచ్చ రంగుతో పాటు ఒక మెసేజ్ కూడా ఉంది. "మిషన్ 2024. నేతాజీ (ములాయం సింగ్ యాదవ్) ఇప్పటికీ చిరంజీవే. పీడీఏ ఈసారి ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్‌కు విజయాన్ని చేకూర్చిపెడుతుంది. పేద ప్రజలకు న్యాయం జరిగేలా అఖిలేష్ యాదవ్ చూస్తారు" అని ఆ సందేశంలో ఉంది. పీడీఏ రివల్యూషన్‌గా 2024 ఎన్నికలు ఉండబోతున్నాయని అఖిలేష్ తన సందేశంలో పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీ అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ ప్రకటించిన వెంటనే గత గురువారంనాడు అఖిలేష్ ఆ పార్టీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలను ఫూల్స్ చేస్తుందన్నారు. ఆరు సీట్లు ఇచ్చే విషయాన్ని ఆలోచిస్తామని తమతో చెప్పి ఎస్‌పీ అభ్యర్థులే లేకుండా జాబితా ప్రకటించారని తప్పుపట్టారు. పొత్తు ఉండదని ముందే చెబితే వారిని కలవడం కానీ, మాట్లాడటం కానీ జరిగేదే కాదన్నారు. అఖిలేష్ కామెంట్లపై మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు సమస్యను మరింత జఠిలం చేసిందని అంటున్నారు. 'లీవ్ దిస్ అఖిలేష్ వఖిలేష్' అంటూ కమల్‌నాథ్ వ్యాఖ్యానించారు. ఇండియా బ్లాక్ అనేది కేంద్ర స్థాయిలోని విషయమని, లోక్‌సభ ఎన్నికలపై దృష్టిసారించాలన్నదే ఆ కూటమి ఉద్దేశమని చెప్పారు. దీనిపై అఖిలేష్ తిరిగి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రవర్తన ఇలాగే ఉంటే, వారితో ఎవరు ఉంటారు? అని ఆయన ప్రశ్నించారు. కులగణనపై కాంగ్రెస్ పార్టీ తీసుకున్న వైఖరిపై కూడా ఆయన సందేహించారు. కులగణన ఇప్పుడు గుర్తుకొచ్చిందా? అని ప్రశ్నించారు. ఇదే కాంగ్రెస్ పార్టీ గతంలో కులగణాంకాలను ఇవ్వలేదని, వెనుకబడిన తరగతులు, గిరిజనుల మద్దతు లేకుండా గెలవలేమనే విషయం ఇప్పుడు అందరికీ తెలుసునని ఎద్దేవా చేశారు. ఆ తరగుతులు ఏవీ కాంగ్రెస్ వెనుక లేవనే విషయం కూడా వారికి బాగా తెలుసునంటూ తూర్పారబట్టారు.

# ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జి ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ శ్రీ రాఫెల్ మరియానో గ్రాస్సీని కలిసిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 24:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ రాఫెల్ మరియానో గ్రాస్సీ ఈరోజు కలిశారు.

శాంతి మరియు అభివృద్ధి కోసం అణు శక్తిని సురక్షితమైన మరియు సురక్షితమైన వినియోగానికి భారత దేశం యొక్క శాశ్వత నిబద్ధతను ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. దేశం యొక్క భాగమైన శక్తి మిశ్రమంగా పర్యావరణ అనుకూల అణు విద్యుత్ ఉత్పాదక సామర్థ్యంలో వాటాను పెంపొందించడానికి భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక లక్ష్యాలను ప్రధాన మంత్రి పంచుకున్నారు.

బాధ్యతాయుతమైన అణుశక్తిగా భారతదేశం యొక్క నిష్కళంకమైన రికార్డును డైరెక్టర్ జనరల్ గ్రాస్సీ ప్రశంసించారు. అణు శాస్త్రం మరియు సాంకేతికతలో భారతదేశం యొక్క పురోగతిని ఆయన ప్రశంసించారు, ముఖ్యంగా స్వదేశీ అణు విద్యుత్ ప్లాంట్ల అభివృద్ధి మరియు విస్తరణను హైలైట్ చేశారు. సామాజిక ప్రయోజనాల కోసం పౌర అణు అనువర్తనాల్లో భారతదేశం యొక్క ప్రపంచ నాయకత్వ పాత్రను ఆయన అంగీకరించారు. ఆరోగ్యం, ఆహారం, నీటి శుద్ధి, ప్లాస్టిక్ కాలుష్యం మరియు వాతావరణ మార్పులతో సహా మానవజాతి ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో అణు సాంకేతికతను ఉపయోగించడంలో భారత దేశం సాధించిన అద్భుతమైన పురోగతి ఇందులో ఉంది.

స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు మరియు మైక్రో-రియాక్టర్ల ద్వారా సహా నికర సున్నా కట్టుబాట్లను చేరుకోవడంలో అణుశక్తి పాత్రను విస్తరించడంపై అభిప్రాయాలు మార్పిడి చేయబడ్డాయి.

IAEA మరియు భారతదేశం మధ్య ఉన్న అత్యుత్తమ భాగస్వామ్యానికి డైరెక్టర్ జనరల్ గ్రాస్సీ తన ప్రశంసలను తెలియజేశారు. అనేక దేశాలకు సహాయం చేసిన శిక్షణ మరియు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలకు భారతదేశాన్ని ఆయన ప్రశంసించారు. గ్లోబల్ సౌత్‌లో పౌర అణు సాంకేతికత అనువర్తనాలను విస్తరించడానికి భారతదేశం మరియు IAEA మధ్య సహకార మార్గాలను అన్వేషించడానికి ఇరువక్షాలు అంగీకరించాయి.

# నిజం గెలిస్తే చంద్రబాబు జీవితాంతం జైలులోనే - భువనేశ్వరికి రోజా కౌంటర్



తిరుపతి, అక్టోబర్ 24:నిజం గెలిస్తే జీవితకాలం చంద్రబాబు జైల్ లో ఉంటారని, ఆయనతో పాటుగా లోకేష్, భువనేశ్వరి కూడా జైల్ కి వెళ్ళే అవకాశం ఉందని ఏపి పర్యాటక శాఖ మంత్రి ఆర్.కే.రోజా పేర్కొన్నారురు.. మంగళవారం ఉదయం స్వామి వారి నైవేద్యం విరామ సమయంలో ఏపి పర్యాటక శాఖ మంత్రి ఆర్.కే.రోజా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. దర్శనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన ఆమె చంద్రబాబు, లోకేష్, నారా భువనేశ్వరి, పవన్ లపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.. నిజంగా భువనేశ్వరికి నిజం గెలవాలని ఉంటే సిబిఐ ఎంక్వైరీ వేయాలని కోరాలని, స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంపై సిబిఐ ఎంక్వైరీ వేయించుకుంటే నిజం తప్పకుండా గెలుస్తుందన్నారు. నారా భువనేశ్వరి నిజం గెలవాలి అని గెట్టిగా శ్రీ వేంకటేశ్వరస్వామి వద్ద పూజలు చేసినట్లు ఉన్నారని, తాము కూడా నిజం గెలవాలని మనస్సు పూర్తిగా కోరుకుంటున్నామని ఆమె చెప్పారు..

ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ పై నిజం గెలవాలని సిబిఐ ఎంక్వైరీ వేసుకుంటే హెరిటేజ్ లో ఎవరెవరు ఉన్నారో అందరూ బయట పడతారని, పవన్, లోకేష్ ను చూస్తే పాడుతా తీయగా సెలక్షన్ కి ఇటు ఒక బ్యాచ్, అటు ఒక బ్యాచ్ కూర్చుకుని సెలక్ట్ చేసినట్లు ఉందని, అర సున్న, అర సున్న కూర్చుని లోపల ఉన్న గుండు సున్న కోసం పార్టీ దిశానిర్దేశం చేయడం చూసి ప్రజలు ఫన్నీ గా ఉందని అంటున్నారని ఎద్దేవా చేశారు.. పవన్, లోకేష్ ఇద్దరిని ప్రజలు ఓడించిన వాళ్ళని, మా దశ దిశానిర్దేశం ఎంటని ప్రజలు, పార్టీ దశ దిశానిర్దేశం ఎంటీ, ఇదేమి కర్మరా బాబు అని పార్టీ వాళ్ళు వాపోతున్నారని, 14 సంవత్సరాల్లో మ్యానిఫెస్టో ఇది చేసాం అని ప్రజల వద్దకు వెళ్ళి ఓట్లు అడిగే దమ్ము ధైర్యం టిడిపికి లేదన్నారు..

మొదటి సారి సీఎం ఐనా జగన్మోహన్ రెడ్డి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ 98 శాతం పూర్తి చేశారని చెప్పిన ఆమె, వై ఏపి నీడ్స్ జగన్మోహన్ రెడ్డి అని చెప్పి గడప గడపకు వెళున్నాంమని, వై ఏపి నీడ్స్ చంద్రబాబు, వై ఏపి నీడ్స్ పవన్ అని ప్రజల ముందుకు వెళ్ళే దమ్ము ఉందా అంటూ ఆమె ప్రశ్నించారు.. ప్రజలు మూతి పగల గొడతారని తెలుసుకున్న టిడిపి, జనసేన ఏపి హేట్స్ అనే ప్రోగ్రాంతో వెళ్తున్నారని, రాష్ట్రం మీద చిత్తశుద్ధి లేదని, ప్రజలపై కూడా చిత్తశుద్ధి లేదన్నారు.. యువగళం చేయలేక నారా లోకేష్ మంగళం పాడితే, ఫ్యాషన్ షోకు వెళ్ళే విధంగా భువనేశ్వరి నిజం గెలవాలి అంటూ బస్సు యాత్ర చేస్తున్నారని, ఈ యాత్ర నారా భువనేశ్వరి చేయగలరా అని అడిగారు..తండ్రిపైన చెప్పులు వేసినప్పుడే, తండ్రి పార్టీ లాకునప్పుడే, తండ్రి చావుకు కారణం ఐనప్పుడే వీళ్ళు హ్యాపీగా ఉన్నారని, ఇప్పుడు వీళ్ళు ఎక్కడి నుండి భాధ వస్తుందని, వీళ్ళు రాష్ట్ర ప్రజల కోసం ఏం కష్ట పడతారంటూ ఆమె విమర్శించారు.. భువనేశ్వరి కోరుకున్న నిజం గెలవాలి అనేది వాళ్ళ ఆయన లోపల ఉండాలని అనే విధంగా ఉందని, ఫైబర్ గ్రిడ్ లో గానీ, స్కిల్ డెవలమ్మెంట్ లో గానీ, రాజధాని భుముల్లో గానీ, రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు లో గానీ ఎన్నో స్కాంలు చంద్రబాబు చేసాడని, ఇప్పటికైనా తిన్న డబ్బులు కక్కి ప్రజలకు క్షమాపణ కోరి బెయిల్ కి వేస్తే ప్రజల ఆశీస్సులతో చంద్రబాబుకు బెయిల్ వస్తుందని, అధికారంలో ఉన్నట్లుగా దౌర్జన్యం చేసి, వైసీపిపై బురద జల్లితే ప్రజలు ఊరుకోరని, 2024 జగనన్న ఒవన్స్ మోర్ అని ప్రజలు ఫిక్స్ అయ్యారని ఏపి పర్యటక శాఖ మంత్రి ఆర్.కే.రోజా అన్నారు..

# భారత్ నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఎక్సర్‌సైజ్ 2023 ముగిసింది

న్యూఢిల్లీ, అక్టోబర్ 24: న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక స్కోప్ కన్వెన్షన్ సెంటర్ భారత్ నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఎక్సర్‌సైజ్ 2023కి సాక్ష్యంగా నిలిచింది, ఇది అక్టోబర్ 9 నుండి 20 అక్టోబర్ 2023 వరకు విస్తరించి ఉన్న స్మారక ప్రాముఖ్యత కలిగిన సంఘటన. సైబర్ సెక్యూరిటీ ఎక్సలెన్స్ కోసం భారత దేశం యొక్క తిరుగులేని అన్వేషణలో ఒక గొప్ప మైలురాయి.

ఈ ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ 300 మందికి పైగా పాల్గొనేవారికి ఏకీకృత వేదికగా పనిచేసింది, విభిన్నమైన ప్రభుత్వ సంస్థలు, పబ్లిక్ ఆర్గనైజేషన్‌లు మరియు ప్రైవేట్ రంగానికి ప్రాతినిధ్యం వహిస్తుంది, అందరూ కీలకమైన సమాచార మౌలిక సదుపాయాల రక్షణకు కట్టుబడి ఉన్నారు.

జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్ (NSCS, భారత ప్రభుత్వం (GoI), రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయం (RRU ), భారత్ ఎన్‌సిఎక్స్ 2023తో వ్యూహాత్మక భాగస్వామ్యంతో నిర్వహించబడింది, ముగింపు సెషన్‌లో ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, PVSM, AVSM, VM, ADC ఉన్నారు. , ఎయిర్ స్టాఫ్ చీఫ్, పాల్గొనేవారికి ప్రేరణాత్మక చిరునామాను అందించండి. నేటి ప్రపంచంలో సైబర్ భద్రత యొక్క ప్రాముఖ్యతపై ఆయన నొక్కిచెప్పారు మరియు భవిష్యత్తులో జరిగే యుద్ధం ప్రధానంగా సైబర్ డొమైన్‌లో జరుగుతుందని పేర్కొన్నారు. సైబర్‌స్పేస్ డొమైన్‌లో ఆపరేషనల్ టెక్నాలజీ ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు.

డాక్టర్ సమీర్ వి కామత్, సెక్రటరీ DDR&D మరియు ఛైర్మన్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ముగింపు సమావేశంలో మాట్లాడుతూ, దేశం యొక్క సైబర్ భద్రతా భంగిమను పెంచే ఇటువంటి సంఘటనల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఈవెంట్ యొక్క ప్రాముఖ్యతను మరింత మెరుగుపరుస్తూ, లెఫ్టినెంట్ జనరల్ M U నాయర్, నేషనల్ సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్, భారతదేశం యొక్క సైబర్ డొమైన్ యొక్క వ్యూహాత్మక అవలోకనాన్ని అందించారు. అతని అంతర్దృష్టులు సైబర్ బెదిరింపుల యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యాన్ని ప్రకాశవంతం చేశాయి, దేశం యొక్క డిజిటల్ ఆస్తులను రక్షించడంలో సామూహిక అప్రమత్తత యొక్క కీలక పాత్రను నొక్కిచెప్పాయి.

RRU డైరెక్టర్ కల్నల్ నిధీష్ భట్నాగర్, ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీకి ఉజీఏ యొక్క దృఢమైన అంకితభావానికి తన ప్రశంసలను వ్యక్తం చేశారు. భారతదేశం యొక్క డిజిటల్ భద్రతను పరిరక్షించడంలో ఇటువంటి ప్రయత్నాల యొక్క ముఖ్యమైన ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు, ప్రత్యేకించి విస్తృతమైన డిజిటలైజేషన్ మరియు బెదిరింపులకు ఎక్కువ గురికావడం ద్వారా గుర్తించబడిన సమయంలో.

భారత్ ఎన్‌సిఎక్స్ 2023 సైబర్ సెక్యూరిటీ ఎక్సలెన్స్‌కు భారతదేశం యొక్క తిరుగులేని నిబద్ధతలో ఒక నిర్వచించే క్షణాన్ని సూచిస్తుంది, ఇది ప్రభుత్వ, పబ్లిక్ మరియు ప్రైవేట్ రంగాల వాటాదారుల మధ్య సహకారం మరియు విజ్ఞాన- భాగస్వామ్యానికి సంబంధించిన అత్యంత ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

భారత్ NCX 2023, పాల్గొనేవారికి ఆరు రోజుల పాటు తీవ్రమైన శిక్షణ మరియు ఐదు రోజుల పాటు ఎరుపు రంగు లైవ్ ఫైర్ సైబర్ వ్యాయామాన్ని నిర్వహించింది, ఇందులో పాల్గొనేవారు తమ సైబర్ నైపుణ్యాలను నిశ్చయమైన ప్రత్యర్థికి వ్యతిరేకంగా సవాలు చేశారు. సైబర్ ముప్పు ప్రకృతి దృశ్యం, సంఘటన ప్రతిస్పందన, వాస్తవ ప్రపంచ సైబర్ సవాళ్లను నిర్వహించడానికి సంక్షోభ నిర్వహణపై నాయకత్వ స్థాయి చర్చల కోసం ఈ వ్యాయామం వ్యూహాత్మక ట్రాక్‌ను కూడా కలిగి ఉంది.

ప్రధాన వ్యాయామానికి అదనంగా, భారత్ NCX 2023 ప్రతిష్టాత్మకమైన భారత్ NCX CISOకాన్క్లేవ్‌ను నిర్వహించింది, ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు మరియు ప్రైవేట్ రంగానికి చెందిన 200 మందికి పైగా చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్లు (CISO) సమావేశమయ్యారు. పరిశ్రమ ప్రముఖుల ఈ ప్రత్యేక సమావేశం అభివృద్ధి చెందుతున్న సైబర్ ముప్పు ల్యాండ్‌స్కేప్‌పై లోతైన చర్చలు మరియు చర్చలకు ప్రత్యేకమైన వేదికను అందించింది.

భారత్ ఔఆచీ 2023, భారతీయ సైబర్ సెక్యూరిటీ స్టార్టప్‌లు మరియు మైక్రో, స్మాల్ మరియు మీడియం-సైజ్ ఎంటర్‌ప్రైజెస్ (ఓఓఇలు) యొక్క ఆవిష్కరణ మరియు స్థితిస్థాపకతను గుర్తించే ప్రత్యేక ప్రదర్శనను కూడా ప్రదర్శించింది. ఎగ్జిబిషన్ ఈ డైనమిక్ ఎంటిటీలచే అభివృద్ధి చేయబడిన అత్యాధునిక పరిష్కారాలు మరియు సాంకేతికతలను ప్రదర్శించింది, భారతదేశం యొక్క సైబర్ సెక్యూరిటీ పర్యావరణ వ్యవస్థను పటిష్టపరచడంలో వారి కీలక పాత్రను నొక్కి చెబుతుంది.

భారత్ ఎన్‌సిఎక్స్ 2023 మా సైబర్ రక్షణను పటిష్టం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నప్పుడు జాతీయ సైబర్ భద్రతా వ్యూహం యొక్క అవసరాన్ని కూడా హైలైట్ చేసింది, దీని ఫలితంగా చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌లు, ముప్పు ఇంటెల్ షేరింగ్ కోసం సమర్థవంతమైన ప్రక్రియలు మరియు ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా మద్దతిచ్చే పాలనా నిర్మాణాలు ఏర్పడతాయి.అభివృద్ధి చెందుతున్న డిజిటలైజేషన్‌తో కూడిన యుగంలో, భారత్ ఎన్‌సిఎక్స్ 2023 మన దేశం యొక్క అమూల్యమైన డిజిటల్ ఆస్తులను కాపాడుకోవడంలో సామూహిక అప్రమత్తత మరియు సంసిద్ధత యొక్క అత్యంత ప్రాముఖ్యతను బలవంతపు రిమైండర్‌గా పనిచేస్తుంది.

# నేడు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఆది మహోత్సవాన్ని ప్రారంభించనున్న కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ అర్జున్ ముండా

న్యూఢిల్లీ, అక్టోబర్ 24:ఆది మహోత్సవ్ - జాతీయ గిరిజన ఉత్సవం - అక్టోబర్ 25న గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ అర్జున్ ముండా ప్రారంభించనున్నారు. ఈ మెగా ఈవెంట్‌ను గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ట్రైబల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (TRIFED) 25 అక్టోబర్ - 3 నవంబర్, 2023 నుండి అహ్మదాబాద్ హాట్, వస్త్రపూర్‌లో నిర్వహిస్తోంది.

ఆది మహోత్సవ్ భారతదేశ స్వదేశీ వారసత్వం యొక్క టేపెస్ట్రీ ద్వారా ప్రయాణాన్ని ప్రారంభించడానికి ఒక ప్రత్యేకమైన, సహజీవన వంతెనగా పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో, మొత్తం 100 స్టాల్స్ భారతదేశ గిరిజన సంస్కృతి, హస్తకళ, పాక కళాత్మకత మరియు ఆర్థిక ప్రయత్నాల కాలిడోస్కోప్‌ను ప్రదర్శిస్తాయి. ఈ ఆది మహోత్సవ్‌లో హస్తకళలు, చేనేత, కుండలు, ఆభరణాల ఇతర ఆకర్షణలతో పాటు 'గిరిజనులు పండించే మినుములను' ప్రదర్శిస్తారు.

ఇంకా, సేంద్రీయ మరియు క్రాఫ్ట్ వస్తువులను కలిగి ఉన్న 74 స్టాల్స్ ఉన్నాయి, ఇప్పటికే విస్తృతమైన గిరిజన సమర్పణలకు వైవిధ్యం యొక్క అదనపు పొరను జోడిస్తుంది. గిరిజనుల ఆహారాన్ని ప్రోత్సహించడానికి వివిధ వంటకాలకు ప్రాతినిధ్యం వహించే నాలుగు స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తారు, ఇందులో డాంగి వంటకం ఒక ప్రముఖ పాక ఆకర్షణగా నిలుస్తుంది. పుట్టగొడుగులు, మహువా పువ్వులు, నాగలి మిల్లెట్‌లు, మామిడి పచ్చళ్లు, వెదురు వస్తువులు మరియు అడవి తేనెతో రూపొందించిన వాన్ ధన్ వికాస్ కేంద్రం ( DVK) ఉత్పత్తులకు అంకితం చేయబడిన అదనపు 15 స్టాల్స్.ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి కూడా హాజరుకావాలని భావిస్తున్న ప్రముఖులు. రామిలాబెన్ బారా మరియు గుజరాత్ ప్రభుత్వం గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి డా. కుబేర్ భాయ్ దిండోర్, అలాగే TRIFED సీనియర్ అధికారులు.

# ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భవానీలు...

## 'జై దుర్గా జై జై దుర్గా' నినాదాలతో మారుమోగుతున్న గిరులు



అమరావతి, అక్టోబర్ 24:విజయవాడ ఇంద్రకీలాద్రికి పైకి భవానీలు పోటెత్తారు. జై దుర్గా జై జై దుర్గా నినాదాలతో ఇంద్రకీలాద్రి మార్మోగిపోతుంది. ఇవాళ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో దుర్గదేవీ అమ్మవారు దర్శనం ఇస్తున్నారు. ఓం టర్నింగ్ నుంచి అమ్మవారి సన్నిధానం వరకు క్యూలైన్ లలో భక్తులు వేచి ఉన్నారు. ఇరుముడి శిరస్సున ధరించి అమ్మవారిని దర్శించుకొని భవానీలు తమ దీక్షను విరమిస్తున్నారు. అయితే, శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భవాని మాలధారధిలో భక్తులు తరలివస్తున్నారు.

ఇక, ఉత్తరాంధ్ర నుంచి పెద్ద ఎత్తున కాలినడకన ఇంద్రకీలాద్రికి భవానీల రాకతో ఇంద్రగిరలన్నీ ఎరుపెక్కాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంతో పాటు ఉభయ గోదావరి జిల్లాల భారీగా భవానీలు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. పెద్ద ఎత్తున భవానీల రాకతో.. ముందుగానే అధికారులు దానికి అనుగుణంగా విస్తృత ఏర్పాటు చేశారు. భవానీలు కొండపైకి వచ్చి అమ్మవారి దర్శనం తర్వాత మాల విరమణ కోసం వచ్చే భవానీల కోసం మల్లికార్జున మండపం దగ్గర అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


ప్రేమ ఆహ్వానం సేవ

చిమ్మపూడి ఫౌండేషన్

సాహిత్య, సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక సేవా సంస్థ

చతుర్థ వార్షికోత్సవం

తేది : 28-10-2023 శనివారం సా॥ 5-30 గం॥లకు

వేదిక : ఎన్టీఆర్ కళా మందిరం, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాదు.

ముఖ్య అతిథి, సన్మానకర్త, వార్షిక సంచిక ఆవిష్కర్త :

డా॥ కె.వి.రమణ (ఐ.ఏ.ఎస్. రిటైర్డ్), తెలంగాణ ప్రభుత్వ సలహాదారు

సభాధ్యక్షులు : డా॥ పాలకుర్తి మధుసూదనరావు, పూర్వడైరెక్టర్, దూరదర్శన్ & పూర్వ సి.ఈ.ఓ. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్, టి.టి.డి.

విశిష్ట అతిథి : డా॥ వకుళాభరణం కృష్ణమోహనరావు, చైర్మన్, తెలంగాణ రాష్ట్ర బి.సి. కమీషన్

గౌరవ అతిథి : శ్రీ పి.వి. ప్రభాకరరావు, చైర్మన్, గ్లోబల్ ఫౌండేషన్

ప్రత్యేక అతిథి : శ్రీ సుధామ, ప్రముఖ సాహితీవేత్త

ఆత్మీయ అతిథి : శ్రీమతి జి. సత్యవాణి, ప్రముఖ ఆధ్యాత్మిక వక్త

శుభాకాంక్షలు : శ్రీ భాష్యం యదుమోహన్, Y8 టీ.వీ. ఛానల్ డైరెక్టర్

సభా సమన్వయకర్త: శ్రీ చిమ్మపూడి శ్రీరామమూర్తి , నంది అవార్డు గ్రహీత, వ్యవస్థాపక అధ్యక్షులు, చిమ్మపూడి ఫౌండేషన్

సేవా పురస్కార గ్రహీతలు :

డా॥ యం.కె. రాము - రసమయి

శ్రీ శిరోమణి వంశీరామరాజు - వంశీ ఇంటర్నేషనల్

శ్రీ లంకా లక్ష్మీ నారాయణ - యువకళావాహిని

శ్రీ మద్దాళి రఘురామ్ - కిన్నెర ఆర్ట్ థియేటర్స్

శ్రీమతి ఇ. భవాని - అభినందన

శ్రీ గుదిబండి వెంకటరెడ్డి - ఆరాధన

డా॥ ఆచార్య ఫణీంద్ర - యువభారతి

శ్రీ వేమరాజు విజయకుమార్ - నవ్య నాటక సమితి

శ్రీ కొమాండూరి రామాచారి - లిటిల్ మ్యుజిషియన్స్ అకాడమి

శ్రీ కొమర్రాజు జ్ఞానకుమార్ - కొమర్రాజు ఫౌండేషన్

పత్రికాధిపతులకు సత్కారం

శ్రీ బైస దేవదాసు - నేటి నిజం

శ్రీ పొత్తూరి సుబ్బారావు - సాహితీకిరణం

డా॥ మహమ్మద్ రఫీ - కళ

న్యాయ నిర్ణేతలకు సత్కారం

డా॥ గడ్డం శ్యామల

శ్రీ చౌదూరి నరసింహారావు

ఉపన్యాస పోటీల విజేతలకు నగదు, గ్రంథాలు, ప్రశంసా పత్రాల ప్రదానం

కేంద్ర సంచాలకులకు సత్కారం

డా॥ కోవెల శ్రీనివాసాచార్య - నిర్మల్

శ్రీ వేదార్థం మధుసూదన శర్మ - నాగర్‌కర్నూలు

శ్రీ గుండ్ల రాజు - సిద్ధిపేట

శ్రీ అంజన్‌కుమార్ - హన్మకొండ

శ్రీ లింగాల శ్రీనివాస్ - సూర్యాపేట

శ్రీమతి పురిమళ్ల సునంద - భద్రాద్రి కొత్తగూడెం

సాంస్కృతిక కార్యక్రమం :

పేరిణి ప్రకాశ్ గారి శిష్య బృందంచే పేరిణి నాట్య ప్రదర్శన

ఆహ్వానించువారు

చిమ్మపూడి ఫౌండేషన్ కార్యవర్గం

హైదరాబాదు


# రాజమండ్రిలో లోకేశ్-పవన్‌కళ్యాణ్‌ల కీలక భేటీ..

## - భవిష్యత్ కార్యాచరణపై చర్చ

రాజమండ్రి అక్టోబర్ 24(ఎక్స్ ప్రెస్ న్యూ స్);: హోటల్ మంజీరాలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమావేశం అయ్యారు. అలాగే ఇరుపార్టీలకు చెందిన 12 మంది సమన్వయ కమిటీ సభ్యులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా భవిష్యత్ కార్యాచరణ, ఉమ్మడిగా చేపట్టే కార్యక్రమాలు, కలిసి ముందుకు సాగే అంశాలపై చర్చించనున్నారు. లోకేశ్‌తో పాటు టీడీపీ సమన్వయ కమిటీ సమావేశానికి అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, తంగిరాల సౌమ్య, నిమ్మల రామానాయుడు. పితాని సత్యనారాయణ హాజరయ్యారు. ఇక పవన్ కళ్యాణ్‌తో పాటు సమన్వయ కమిటీ సమావేశానికి జనసేన సభ్యులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, కొటికలపూడి గోవిందరావు, బొమ్మిడి నాయకర్, పాలవలస యశస్విని, మహేంద్ర రెడ్డిలు పాల్గొన్నారు. అంతకముందు రాజమండ్రి టీడీపీ క్యాంపు కార్యాలయంలో టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులతో నారా లోకేశ్ సమావేశమై జనసేన, టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించాల్సిన అంశాలుపై చర్చించారు. అనంతరం రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం నుంచి ర్యాలీగా హోటల్ మంజీరాకు లోకేశ్ చేరుకున్నారు. అలాగే రాజమండ్రి ఎయిర్ పోర్టు నుంచి ర్యాలీగా హోటల్ మంజీరాకు పవన్ కళ్యాణ్ చేరుకున్నారు. ఇక భేటీ అయ్యాక లోకేశ్, పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు

# అభివృద్ధి పథకాలే మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి-ఎమ్మెల్యే అంజయ్య



రంగారెడ్డి, అక్టోబర్ 24:అభివృద్ధి పథకాలే మళ్లీ బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే అంజయ్య సమక్షంలో ఆయన క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాల ప్రఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ? ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఆసరా పింఛన్ పంపిణీ, రైతు బీమా పథకం, రైతు బంధు పథకం రూ.16,000 పెంపు, పేదలకు ఇళ్ల స్థలాలు, దివ్యాంగులకు 5000 పెన్షన్, గృహ అవసరాల కోసం 400 కే సిలిండర్, ప్రతి ఇంటికి బీమా, అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ స్కూల్స్, అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. నేడు పార్టీ కార్యాలయంలో సిద్దాపూర్ మల్లాపూర్ అయ్యవారిపల్లి వెంకటరెడ్డి పల్లి భైరంపల్లి గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరారని ఆయన పేర్కొన్నారు. తమకు అన్ని విధాలా ఆదుకొని, తమ గ్రామాలన్నింటిని ఎంతో అభివృద్ధి పరిచి ఏ ఆపతి వచ్చినా.. నేనున్నా అంటూ ఆపదలో ఆదుకున్న అంజన్న మళ్లీ ఎమ్మెల్యే కావాలని వివిధ గ్రామాల ప్రజలు కోరారు.

కవిసంధ్య
సాహితీ సాంస్కృతిక సంస్థ, యానాం
నిర్వహణలో
శిఖామణి సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం-2023
కవి సంధ్య ప్రతిభా పురస్కారాల ప్రదానం
శిఖామణి సమగ్ర సాహిత్యం – పరిశోధన
సంపుటం – 7 ఆవిష్కరణ
కవిసంధ్య-44 గద్దర్ స్మారక సంచిక ఆవిష్కరణ
29,అక్టోబర్ 2023,
ఆదివారం, సా.5.30 గంటలకు,
ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రాంగణం
పౌర గ్రంథాలయం, ద్వారకా నగర్, విశాఖపట్నం.

దాట్ల దేవదానం రాజు
అధ్యక్షులు, పురస్కార కమిటీ
9440105987

డా. శిఖామణి
అధ్యక్షులు, కవి సంధ్య
9848202526

ప్రస్తావన:
కళై మామణి
దాట్ల దేవదానం రాజు
ప్రముఖ కవి,రచయిత, అవార్డు కమిటీ అధ్యక్షులు
డా.విజయ్ భాస్కర్ సాహిత్యపరిచయం:
శ్రీ అట్టాడ అప్పలనాయుడు
ప్రముఖ రచయిత , విమర్శకులు
డా. సుంకర గోపాల్ కవిత్వ పరిచయం:
శ్రీ పాయల మురళీ కృష్ణ, ప్రముఖ కవి, విమర్శ కులు
ఆత్మీయఅతిథులు
శ్రీ మధునా పంతుల సత్యనారాయణ మూర్తి
ఆంధ్రీ కుటీరం, పల్లిపాలెం
డా వరుగు భాస్కర రెడ్డి ప్రిన్సిపాల్,
డా. ఎస్. ఆర్. కె. ప్రభుత్వడిగ్రీ కళాశాల, యానాం
డా. గూటం స్వామి, ప్రముఖ కవి, రచయిత వ్యాఖ్యాత
శ్రీ ముమ్మిడి చిన్నారి ప్రముఖ చిత్రకారుడు, కవి
అవార్డు గ్రహీతల స్పందన
డా. దీర్ఘాశి విజయ్ భాస్కర్
డా. సుంకర గోపాల్

సభా కార్యక్రమం: సా. 5.30 ని. లకు
సభాధ్యక్షులు
ఆచార్య బేతవోలు రామబ్రహ్మం
ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత
భాషా సమ్మాన్ పురస్కార గ్రహీత
ముఖ్య అతిధి, గ్రంథావిష్కర్త
శ్రీ మల్లాడి కృష్ణా రావు
పూర్వ మంత్రి,
ఢిల్లీ లో పుదు చ్చేరి ప్రభుత్వ ప్రతినిధి
సభా ప్రారంభకులు
శ్రీ మండలి బుద్ధ ప్రసాద్
పూర్వ ఉప శాసన సభా పతి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
గౌరవ అతిధులు
ఆచార్య చందు సుబ్బారావు
ప్రముఖ రచయిత, విమర్శకులు
శ్రీ గంటేడ గౌరు నాయుడు,
ప్రముఖ కవి, రచయిత
శ్రీ చింతకింది శ్రీ నివాసరావు
ప్రముఖ రచయిత
అవార్డు ప్రదానం
కళారత్న డా. శిఖామణి
అధ్యక్షులు, కవి సంధ్య
నాంది :
ఆచార్య ప్రయాగ సుబ్రహ్మణ్యం
గీతం విశ్వవిద్యా లయం

సాహిత్యం లో జీవన సాఫల్య కృషికి ఇచ్చే
శిఖామణి సాహితీ పురస్కారం -2023
పురస్కార గ్రహీత
డా. దీర్ఘాశి విజయ్ భాస్కర్
ప్రముఖ నాటక రచయిత, కేంద్రసంగీత నాటక అకాడెమి అవార్డు గ్రహీత
భాషా సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
కవిత్వం లో యువ కవులకు ఇచ్చే
శిఖామణి యువ పురస్కారం -2023
పురస్కార గ్రహీత
డా. సుంకర గోపాల్
ప్రముఖ యువకవి, అధ్యక్షులు,తెలుగు శాఖ,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తాడేపల్లి గూడెం
గ్రంధావిష్కరణ
శిఖామణి సాహిత్య సర్వస్వం, సంపుటం -7
పరిశోధన -ప్రయోగవాది పతాభి
కవి సంధ్య 44, గద్దర్,
సంచిక ఆవిష్కరణ
కవి సంధ్య ప్రతిభా పురస్కారాలు
సాహిత్య కళా రంగాలలో
సుప్రసిద్ధులైన పదిహేనుమందికి

సాహిత్యం లో జీవన సాఫల్య కృషికి ఇచ్చే
శిఖామణి సాహితీ పురస్కారం -2023
పురస్కార గ్రహీత
డా. దీర్ఘాశి విజయ్ భాస్కర్
...టక రచయిత, కేంద్రసంగీత నాటక అకాడెమి అవార్డు గ్రహీత
...ంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
కవిత్వం లో యువ కవులకు ఇచ్చే
శిఖామణి యువ పురస్కారం -2023
పురస్కార గ్రహీత
డా. సుంకర గోపాల్
ప్రముఖ యువకవి, అధ్యక్షులు,తెలుగు శాఖ,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తాడేపల్లి గూడెం
గ్రంధావిష్కరణ
...మణి సాహిత్య సర్వస్వం, సంపుటం -7
పరిశోధన -ప్రయోగవాది పతాభి
కవి సంధ్య 44, గద్దర్,
సంచిక ఆవిష్కరణ
కవి సంధ్య ప్రతిభా పురస్కారాలు
సాహిత్య కళా రంగాలలో
సుప్రసిద్ధులైన పదిహేనుమందికి

# అలా మాట్లాడటంలో రేవంత్ రెడ్డిని మించిన వారు లేరు.. : హరీశ్ రావు



సంగారెడ్డి, అక్టోబర్ 24: (నేటినిజం ప్రతినిధి):కుర్చీల కోసం పార్టీలు మారే వ్యక్తి రేవంత్ రెడ్డి అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావుఫైర్ అయ్యారు . జిల్లాలోని నారాయణఖేడ్ నియోజికవర్గంలో ఈ నెల 30న సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ నేపథ్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు.

గతంలో రేవంత్ రెడ్డి టీడీపీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. వాళ్ల నాన్న చనిపోతే అంత్యక్రియలు చేశాక స్నానం చేయడానికి కరెంట్ లేదని అసెంబ్లీలో చెప్పారు.ఆనాడు సోనియా గాంధీని బలి దేవత అన్నాడు. ఇటలీ బొమ్మ అన్నాడు. నోటికి ఏదోస్తే అదే తిట్టిండు. ఇప్పుడు సోనియాగాంధీ దేవత అంటున్నాడు. ఏ ఎండకి ఆ గొడుగు పట్టే రకం రేవంత్ రెడ్డి నోటికి మొక్కాలన్నారు.

రాహుల్ గాంధీ వచ్చి నేను బీజేపీతో పోరాడుతా బీజేపీపై పోరాడే డీఎన్ఏ నాది అన్నారు.

మరి రేవంత్ రెడ్డి డీఎన్ఏ ఏదో రాహుల్ తెలుసుకోవాలని హితవు పలికారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి డీఎన్ఏలు మ్యాచ్ కావట్లేదు. మేం ఎవ్వరికీ బీ టీం కాదు.మేం తెలంగాణ ప్రజల టీం. బీఆర్ఎస్, బీజేపీ ఎప్పటికి ఒకటి కాదన్నారు. నీళ్లు, నూనె ఎప్పుడైనా కలుస్తాయా? ఇది కూడా అంతేనని స్పష్టం చేశారు. కేసీఆర్‌కి పనితనం తప్పా పగతనం లేదని, కేసీఆర్ తలుచుకుంటే రేవంత్ రెడ్డిని ఓటుకు నోటు కేసులో జైల్లో వేసేవారన్నారు. పక్క రాష్ట్రాల్లో చూస్తున్నాం. వాళ్లు గెలవగానే వీళ్లను జైలుకు పంపిస్తారు. వీళ్లు గెలవగానే వాళ్లని జైలుకి పంపిస్తారు. అలాంటి పరిస్థితి తెలంగాణలో లేదన్నారు.

# అమెరికాలోని కాన్సాస్ నగరంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



న్యూఢిల్లీ, అక్టోబర్ 24:అమెరికాలోని కాన్సాస్ నగరంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ కాన్సాస్ సిటీ (AGKC) ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. స్థానిక హిందు దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 3000 మంది తెలుగు వారు పాల్గొన్నారు.అమెరికాలోని కాన్సాస్ నగరంలో స్థానిక హిందు దేవాలయంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ కాన్సాస్ సిటీ (AGKC) ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకలు

మొదట అమ్మ వారి పూజా కార్యక్రమాన్ని దేవాలయ పూజారి శ్రీనివాసాచారి గారు, ,ంఉఐఅ అధ్యక్షులు నరేంద్ర దూదేళ్ళ దంపతులతో నిర్వహించారు. ఈ సంబరాలను మొదటి నుండి చివరివరకు ఎంతో ఉత్సాహంగా వ్యాఖ్యాత రేణు శ్రీ నడిపించింది.

బతుకమ్మలతో వచ్చిన మహిళలు

ముఖ్యంగా మహిళలు ఎంతో చక్కగా సంప్రదాయ దుస్తులను ధరించి, రంగు రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి వేడుకలో పాల్గొన్నారు. ఆద్యంతమూ ఎన్నో ఉత్సాహ బరితమైన తెలంగాణ జానపద బతుకమ్మ పాటలకు అందరూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు.

బతుకమ్మలను నిమ్మజ్జనం చేస్తున్న మహిళలు

బతుకమ్మలు తెచ్చిన వారికి Raffle Tickets ఇచ్చి మధ్య మధ్యలో Rafflesలో గెలిచిన వారికి బహుమతులు అందచేశారు. అంతే కాకుండా చక్కగా చేసిన 8 బతుకమ్మలకు చీరె లను బహుమతులుగా ఇచ్చారు. బతుకమ్మలను నిమజ్జనం చేశాక చివరగా కమ్మని భోజనం చేసి ఆనందంగా పండుగను ముగించారు.

బతుకమ్మలను నిమ్మజ్జనం చేస్తున్న మహిళలు

ఈ కార్యక్రమంకి సహాయ పడ్డ కార్యకర్తలందరికీ, స్పాన్సర్లకు, RTAGKC అధ్యక్షులు నరేంద్ర దూదేళ్ళ, ఉప అధ్యక్షులు చంద్ర యక్కలి, Trust Board Chair శ్రీధర్ అమిరెడ్డి, Executive Committee and Trust Board members కృతజ్ఞతలు తెలిపారు.

# ఒకే కాన్పులో నలుగురికి జన్మ.. గంటల వ్యవధిలోనే శిశువులందరూ మృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 24: ఓ గర్భిణి ఒకే కాన్పులో నలుగురు శిశువులకు జన్మనిచ్చింది. కానీ ఆ నలుగురు పసిపాపలు గంటల వ్యవధిలోనే చనిపోయారు. ఈ విషాద ఘటన జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. కుప్వారా జిల్లాలోని కేరాన్ గ్రామానికి చెందిన కలీదా బేగం గర్భిణి. ఆమెకు నొప్పులు రావడంతో ఆదివారం సాయంత్రం స్థానికంగా ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌కు వెళ్లింది. పరీక్షించిన వైద్యులు.. కాన్పు ఇక్కడ చేయడం సాధ్యం కాదని, కుప్వారా జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లాలని కలీదా కుటుంబ సభ్యులకు సూచించారు. ఇక సోమవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో కుప్వారా జిల్లా ఆస్పత్రిలో కలీదా నార్మల్ డెలివరీ ద్వారా నలుగురు శిశువులకు జన్మనిచ్చింది. నలుగురిలో ముగ్గురు అమ్మాయిలు కాగా, ఒకరు అబ్బాయి. శిశువులందరూ తక్కువ బరువుతో జన్మించారు. అయితే ముగ్గురు అమ్మాయిలు కుప్వారా ఆస్పత్రిలోనే మరణించారు. దీంతో మెరుగైన చికిత్స నిమిత్తం తల్లీ, అబ్బాయిని శ్రీనగర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ బాబు కూడా చనిపోయాడు. ఇలా గంటల వ్యవధిలోనే నలుగురు శిశువులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో కలీదాతో పాటు ఆమె కుటుంబ సభ్యులు బోరున విలపించారు. కలీదా ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# శనివారం, మంగళవారం.. టైటిల్స్‌గా మారిపోతున్న వారాలు..!






హైదరాబాద్, అక్టోబర్ 24: (నేటినిజం ప్రతినిధి) అగ్గిపుల్ల, సబ్బు బిళ్ల, కుక్కపిల్ల.. కాదేది కవితకు అనర్హం అన్నారు శ్రీశ్రీ. మన దర్శకులు కూడా ఇదే ఫాలో అవుతున్నారు. కథ సెట్ అవ్వాలి కానీ టైటిల్ ఏదైనా ఫర్వాలేదు అంటున్నారు.

ముఖ్యంగా డిఫరెంట్ టైటిల్ ఉంటే సినిమాపై అంచనాలు బాగానే పెరుగుతాయి. అందుకే అలాంటి టైటిల్స్ కోసమే ఎక్కువగా వెతికి చూస్తున్నారు మేకర్స్. అందులో భాగంగానే సినిమాలకు వారాల రూపంలో టైటిల్స్ పెడుతున్నారు. తాజాగా నాని హీరోగా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో మొదలైన సినిమాకు సరిపోదా శనివారం అనే టైటిల్ కన్ఫర్మ్ చేశారు.

దీని వెనక కథ ఏంటనేది మాత్రం ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే టైటిల్ చాలా డిఫరెంట్‌గా ఉంది. ఇంతకుముందు కూడా అంటే సుందరానికి అనే వినూత్నమైన టైటిల్‌తో వచ్చాడు వివేక్ ఆత్రేయ. ఇప్పుడు కూడా సరిపోదా శనివారం అంటున్నాడు. నానిని సంకెళ్లతో కట్టేసి ఉన్న పోస్టర్ ఆసక్తికరంగా ఉంది

. కేవలం వివేక్ మాత్రమే కాదు.. అజయ్ భూపతి కూడా మంగళవారం అంటూ వస్తున్నాడు. పాయల్ రాజ్ పుత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా నవంబర్ 17న విడుదల కానుంది. ఆర్ఎక్స్ 100 తర్వాత ఆ రేంజ్ సక్సెస్ మళ్లీ అజయ్‌కు రాలేదు. భారీ అంచనాల మధ్య వచ్చిన మహాసముద్రం డిజాస్టర్ అయింది.

దాంతో ఈసారి సస్పెన్స్ హారర్ థ్రిల్లర్‌తో వస్తున్నాడు అజయ్ భూపతి. ఒక ఊరిలో ప్రతి మంగళవారం అనుకోకుండా చనిపోతూ ఉంటారు. దాంతో అసలు మంగళవారం ఆ ఊర్లో ఏం జరుగుతుంది అనేది అసలు కథ. ఆ మధ్య కీరవాణి కొడుకు సింహ కూడా తెల్లవారితే గురువారం అనే సినిమాతో వచ్చాడు. ఇక ఆదివారం పేరుతో కూడా ఒక సినిమా వచ్చింది. సోమవారం, బుధవారం మాత్రమే మిగిలిపోయాయి. వాటితో కూడా సినిమాలు వచ్చేస్తే ఓ పనైపోతుంది.

# మాజీ ఐఏఎస్ వీకే పాండియన్‌కు కేబినెట్ హోదా..

## ఒడిశా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



భువనేశ్వర్, అక్టోబర్ 24: ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌కు ప్రయివేటు సెక్రటరీగా కొనసాగుతున్న ఐఏఎస్ ఆఫీసర్ వీకే పాండియన్ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్న విషయం తెలిసిందే. ఇక సీఎం నవీన్ పట్నాయక్ సన్నిహితుడి పేరు తెచ్చుకున్న పాండియన్‌కు ఒడిశా ప్రభుత్వం కేబినెట్ హోదా కల్పించింది. 5టీ, నబిన్ ఒడిశా పథకానికి చైర్మన్‌గా పాండియన్‌ను నియమించింది. ఈ మేరకు ఒడిశా జనరల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ పబ్లిక్ గ్రీవెన్స్ డిపార్ట్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ముఖ్యమంత్రి పట్నాయక్ కింద పాండియన్ పని చేయనున్నారు.

జనితిఎనీబిబ.తిని

తమిళనాడుకు చెందిన వీకే పాండియన్ ఒడిశా కేడర్‌కు చెందిన 2000 బ్యాక్ ఐఏఎస్ అధికారి. 2002లో కలహండి జిల్లాలోని ధర్మగర్హ్ సబ్ కలెక్టర్‌గా పాండియన్ తన ఐఏఎస్ కేరీర్‌ను ప్రారంభించారు. 2006లో మయూర్‌భంజ్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. 2007లో గంజాం కలెక్టర్‌గా పని చేశారు. గంజాం కలెక్టర్‌గా పని చేస్తున్న సమయంలోనే నవీన్ పట్నాయక్ దృష్టిని ఆకర్షించారు పాండియన్. నవీన్ పట్నాయక్‌ది కూడా గంజాం జిల్లానే. 2011లో సీఎంవోలో చేరారు పాండియన్. అప్పట్నుంచి పట్నాయక్ ప్రయివేటు సెక్రటరీగా కొనసాగుతున్నారు. 2019లో ఐదోసారి సీఎంగా పట్నాయక్ ప్రమాణం చేసిన అనంతరం వీకే పాండియన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. 5టీ సెక్రటరీగా నియామకం అయ్యారు.

వీకే పాండియన్ వీఆర్ఎస్‌ను కాంగ్రెస్, బీజేపీ నాయకులు స్వాగతించారు. అధికార పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం వీకే పాండియన్ తన అధికారాన్ని దుర్వినియోగపరిచారని ప్రతిపక్ష పార్టీలు మండిపడ్డాయి. ఇక ఇప్పుడు ఆయన అధికారంగా బీజేడీలో చేరి రాజకీయాలు చేసుకుంటే సరిపోతుందని ప్రతిపక్షాలు పేర్కొన్న విషయం తెలిసిందే.

ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎస్ఎస్ సలుజా స్పందించారు. వీకే పాండియన్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఆయన వీఆర్ఎస్ ఎప్పుడో తీసుకోవాల్సి ఉండే.. ఆలస్యమైందన్నారు. ఒక వేళ ఆయన బీజేడీలో చేరితే.. ప్రతిపక్షాలకు మేలు జరుగుతుందని, ప్రత్యేకంగా కాంగ్రెస్‌కు ఎంతో సహాయం చేసిన వారవుతారని కాంగ్రెస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి ఉల్కా కూడా స్పందించారు. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే.. వీకే పాండియన్ సీఎం పదవి చేపట్టినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. ఒడిశాలో ఏం జరుగుతుందో అంతు చిక్కడం లేదన్నారు. కానీ ఎవర్ని ఎవరు నియంత్రిస్తున్నారో అందరికీ తెలుసు అని ఎంపీ సప్తగిరి పేర్కొన్నారు.

బీజేపీ చీఫ్ విప్ మోహన్ మాఝీ మాట్లాడుతూ.. ఇప్పుడు వీకే పాండియన్ బహిరంగంగా రాజకీయాలు చేసుకోవచ్చన్నారు. అతన్ని ఒడిశా ప్రజలు అంగీకరించరు అని పేర్కొన్నారు.

# హమాస్‌తో పోరులో ఇజ్రాయెల్‌కు బాసటగా నిలుస్తాం : మాక్రాన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 24:ఇరాక్, సిరియాలో ఐసిస్‌తో పోరాడుతున్న అంతర్జాతీయ సంకీర్ణ కూటమిని హమాస్‌తో పోరాడేందుకు విస్తరించాలని ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ మంగళవారం పిలుపు ఇచ్చారు. పాలస్తీనా శాంతి ప్రక్రియను నిర్ణాయక దశకు తీసుకువచ్చేందుకు పునరుద్ధరించాలని కోరారు. మీరు ఏకాకులు కాదని సంయుక్త విలేకరుల సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ఉద్దేశించి మాక్రాన్ పేర్కొన్నారు.

ఐసిస్‌తో పోరాడుతున్న దేశాలు హమాస్‌పై కూడా పోరాడాలని కోరారు. ఉగ్ర సంస్థపై ఇజ్రాయెల్ యుద్ధం ప్రకటించడం, ఇజ్రాయెల్ పౌరుల పట్ల హమాస్ వేధింపుల నేపథ్యంలో పాలస్తీనా శాంతి ప్రక్రియను నిర్ణాయక దశకు చేర్చేందుకు ఈ ప్రక్రియను పునరుద్ధరించాలని కోరారు. హమాస్‌పై ఇజ్రాయెల్ పోరుకు ఫ్రాన్స్ బాసటగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కాగా, గాజాలో మిలిటెంట్ గ్రూప్ హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. 400 మిలిటెంట్ టార్గెట్లపై ఫోకస్ చేస్తూ దాడులను తీవ్రతరం చేసింది.సోమవారం రాత్రి నుంచి కొనసాగుతున్న దాడుల్లో డజన్ల కొద్దీ హమాస్ ఫైటర్లను మట్టుబెట్టామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. వీరిలో ముగ్గురు డిప్యూటీ బెటాలియన్ కమాండర్లు ఉన్నారని వెల్లడించింది. సముద్రం నుంచి సొరంగ మార్గం ద్వారా ఇజ్రాయెల్‌లోకి చొచ్చుకువచ్చేందుకు హమాస్‌కు సహకరించే టన్నెల్‌తో పాటు మసీదుల్లో హమాస్ కమాండ్ సెంటర్లను ధ్వంసం చేశామని పేర్కొంది. మరోవైపు హమాస్‌తో యుద్ధంలో భాగంగా గాజా స్ట్రిప్‌పై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది.

# పొగమంచు ఎఫెక్ట్.. పరస్పరం వెహికల్స్ ఢీ..

## అమెరికా ప్రమాదంలో ఏడుగురి దుర్మరణం



న్యూఢిల్లీ, అక్టోబర్ 24: పొగమంచు వల్ల అమెరికాలోని లుసియానాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మరణించారు. మరో 25 మందికి పైగా గాయాలయ్యాయి. లుసియానా రాష్ట్రంలోని 55వ నంబర్ అంతర్ రాష్ట్ర రహదారిపై జరిగిన ప్రమాదంలో 158కి పైగా వాహనాలు పరస్పరం ఢీకొనడంతో మంటలు చెలరేగాయి.న్యూఓర్లానో సమీప పాంట్ చార్ట్రెయిన్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటనాస్థలం వద్ద కార్లు, భారీ వాహనాలు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయి. వాహనాలు దాదాపు 30 నిమిషాలు ఒకదానిని మరొకటి ఢీకొట్టాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఒక కారు ఏకంగా వంతెన పై నుంచి నీటిలో పడిపోయిందని ప్రత్యక్ష సాక్షుల కథనం. ఆ కారు డ్రైవర్ మాత్రం సురక్షితంగా బయటపడ్డాడని తెలుస్తోంది.

ఈ ప్రమాదంతో ఆయా వాహనాల డ్రైవర్లు రహదారిపైకి వచ్చి తమకు సాయం చేయాలంటూ కేకలు వేశారు. ఈ ప్రమాద సమాచారం తెలియగానే భారీగా సహాయ బృందాలు అక్కడికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టాయి. లూసియానా పోలీసులు ఈ ప్రమాద ఫోటోల ఏరియల్ షాట్లను ఫేస్?బుక్ ఖాతాలో పోస్ట్ చేశారు.

ఈ ప్రమాద కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు లూసియానా పోలీసులు తెలిపారు. ఈ విషయమై రాష్ట్ర రవాణాశాఖతో సమన్వయంతో దర్యాప్తు నిర్వహిస్తామన్నారు. ఈ ప్రమాదం వల్ల సుమారు 11 మైళ్ల దూరం వరకూ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది.

పొగ మంచు వల్ల 10వ నంబర్ అంతర్ రాష్ట్ర రహదారిని మూసివేసే అవకాశాలు ఉన్నాయి. అమెరికాలో కార్చిచ్చు పొగ, సాధారణ పొగ మంచుతో కలిసి పరిస్థితిని తీవ్రతరం చేస్తున్నాయని జాతీయ వాతావరణ సేవల సంస్థ తెలిపింది. పొగ మంచు కురుస్తున్న నేపథ్యంలో న్యూ ఓర్లానో ప్రాంత స్కూళ్ళను మూసివేశారు.

# ఎల్ఎల్‌సిలో బాలుడు గల్లంతు

అమరావతి, అక్టోబర్ 24: తుంగభద్ర దిగువ కాలువలో నీరు తాగేందుకు వెళ్లి బాలుడు గల్లంతైన సంఘటనకర్నూలు జిల్లా పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో అంపనగౌడు, పార్వతిల కుమారుడు శివనగౌడు (14) పొలం పనులు ముగించుకుని ఇంటికి వస్తున్నారు.ఈసందర్భంగా నీరు తాగడానికి దిగువ కాల్వ వద్దకు వెళ్లిన బాలుడు కాలు జారీ నీటిలో గల్లంతయ్యాడు. వెంటనే గమనించిన స్థానికులు కాల్వ వెంబడి గాలించినా ప్రయోజనం లేకపోయింది. ఆ బాలుడు కాల్వలో శవమై తేలాడు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.